చందా వివరములు
ఆంధ్ర దినపత్రిక
(అడ్వాన్సుగా సంచికలో సహా)

	రు.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
కార్యాలయం, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

THE BEST IN THE WORLD!
THE LIFCO'S
BIG
LETTER-WRITER
with Legal Forms & Good English
2700 Topics & 1068 Pages.
Price Rs. 6-14. By Post: Rs. 8-8
THE LITTLE FLOWER CO., MADRAS 17 OF M. DAMODARAM & CO., APPAH BLDGS., MADRAS 1 OF HIGGINBOTHAMS LTD., MADRAS 2 OF THEIR RY. STALLS OF H. O. & BRANCHES OF VENKATRAMA & CO.

319410

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 234 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 27-11-1956 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

ప్రమాదాల ఫలితంగా రైల్వేమంత్రి రాజీనామా

మంచి సూత్రమని ప్రధాని భావం

అరియలూరు సంఘటనపై న్యాయ విచారణ

న్యూఢిల్లీ, నవంబరు 25 : అరియలూరు రైలు ప్రమాదం కారణంగా, రైల్వేమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా సమర్పించారు.

వీరి రాజీనామాను ఆమోదించవలసినదిగా రాష్ట్రపతికి సిఫార్సు చేస్తానని యివాళ లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వెల్లడించారు.

అయితే యితర ఏర్పాట్లు జరిగేవరకు తమ పనిని కొనసాగించవలసినదిగా శ్రీ శాస్త్రిని కోరుతానని శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ యింకా యీ విషయంగా చెప్పారు. "రాజ్యాంగరీత్యా యీ విషయంలో మనం ఒక నిర్దుష్ట విధానాన్ని రూపొందించాలి. చిన్నవిరికి మీదపడ్డప్పటికీ తలవంచేకుండా అదే మార్గాన్ని అనుసరిస్తున్నామని, ఎవరూ అనకోకూడదు

"ఈ అంశంపైఅతి కష్టంమీద ఒక నిర్ణయానికి రావటం అయింది

భాత్రల్లా ఆలోచించిన మీదట శ్రీ శాస్త్రి రాజీనామా వారసు పత్యులకు తెలియజేస్తే బాగా ఉంటుందని అనుకున్నాను. రైల్వేమంత్రి రాజీనామాను ఆమోదించవలసినదిగా రాష్ట్రపతికి సిఫార్సు చేస్తాను.

"క్రిందటివారి మహబూబ్ నగరం జిల్లా రైలుప్రమాదం సంభవించినప్పుడే శ్రీ శాస్త్రి, రాజీనామా చేస్తానని అన్నారు. అయితే అప్పుడు దాన్ని ఆమోదించలేదు.

"రాత్రి, మళ్లీ తమ రాజీనామాను ఆమోదించవలసినదిగా శ్రీ శాస్త్రి కోరారు. అరియలూరు రైలు ప్రమాదానికి బాధ్యత తమదేనని పేరు భావించటంవల్ల యీ విధంగా కోరటం జరిగింది.

"వీరి రాజీనామా లేఖ అందినప్పుడు నేను శ్రీ శాస్త్రితో మాట్లాడాను. విషయాన్ని యావత్తూ పరిశీలించిన మీమీట వీరి రాజీనామాను ఆమోదించటమే ఉత్తమమార్గమని నిర్ణయానికి వచ్చాను. కొంటి రైల్వేమంత్రి రాజీనామాను ఆమోదించవలసినదిగా మనం రాష్ట్రపతికి సలహా యివ్వటం ఉత్తమంగా ఉంటుంది. దీన్నిబట్టి యీ ప్రమాదానికి బాధ్యత వీరికి అంటగడుతున్నట్లు భావించకూడదు.

"శ్రీ శాస్త్రిపట్ల నాకు అపరిమిత మైన గౌరవభావం ఉన్నది. ముందు కూడా మనం అంతా స్నేహభావంతో

5 వ పేజీ 7వ కాలం చూడుడు

రాధా కృష్ణన్‌కు భార్యావియోగం

హృద్రోగంవల్ల హఠాన్మరణం

మద్రాసు, నవంబరు 26 : భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గారి భార్య శ్రీమతి శివకామమ్మగారు నేటి ఉదయం 5-45 లకు హఠాత్తుగా తమ 64 వ యేట పరమపదించారు

ఆర్టోబరు 5 వ తేదీకు కొరోనరీ త్రాంబోసిస్ అనే హృద్రోగంవచ్చింది. అతిరాత్రి అది కొంచెం నయం అయి, ఈ మధ్య బాగా తేరుకున్నారు. కాని ఇవ్వాళ హఠాత్తుగా మరణించారు.

ఈ వార్త ఉపరాష్ట్రపతికి చెప్పటం కోసం ఫోనుమీద ఆ వెంటనే తెలియజేశారు ఆయన డిల్లీనుంచి, అక్కడే పనిచేస్తున్న మరుగానితోనహా ప్రత్యేక విమానంలో బయలుదేరి వస్తున్నారం డాక్టర్ రాధాకృష్ణన్ గారి కోరుకుడు

(5 వ పేజీ కాలం 8 చూడుడు)



అరియలూరు రైలుప్రమాదం: ఇంజను ధూమలో మూసుకుపోయింది. రైలు పెట్టెలు అగ్నిపుల్లలైపోయాయి.



భారత్‌లో కాశ్మీర్ కలయిక

జరిగిపోయిందని అట్లీ ప్రకటన

ప్రజాస్వామ్యపాలన సాగుతున్నందుకు హర్షం

న్యూఢిల్లీ, నవంబరు 25 : "కాశ్మీర్ భారతదేశంలో చేరిపోయినట్లే" నంటూ ఎరల్ అట్లీ ఈనెల 20 వ తేదీనాడు ఈవినింగ్‌స్టార్ అనే పత్రికలో ఒక వ్యాసాన్ని వ్రాశారు.

కాశ్మీర్ భారతదేశంలో చేరిపోవడానికి నిశ్చయించుకుంది అ కాశ్మీర్ లో ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామికమైంది అక్కడ స్థానిక వ్యవహారాలన్నీ సుగమంగా సాగుతోంది అని గూడా ఆయన ఇందులో అన్నారు.

భారతప్రధానితోను, పాక్ ప్రధానితోను కాశ్మీర్‌ను గూర్చి చర్చలు జరిపిన అనంతరం ఆ సంస్థానాన్ని చూచి అసలు పంగతి ఏమిటో తెలుసుకోవాలని నేను తహతహలాడాను. కాశ్మీర్ లో నేను ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం అహ్మద్‌తో కుంతివాలు జరిపాను. అతని పదవుంత్రులతో మాట్లాడాను. పూర్వం వున్న అస్థిమితి భావం ఇప్పుడు కాశ్మీర్ లో ఎక్కడా కన్పించదు. పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్ భూభాగం తప్ప తక్కిన సంస్థానంఅంతా ఎంతో కన్నులపండువగా వుంది. ఇప్పటి ఈ విధివిధ స్థిరమైపోయినట్లేనని నేను భావిస్తున్నాను.

కాశ్మీర్ లో అంతా అభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నులై వున్నారు. విద్య ఎంతగానో అభివృద్ధి పొందుతోంది. నేను ఒక స్త్రీశిక్షణశాలను చూశాను. అక్కడా 600 మంది విద్యార్థినులు వున్నారు. ఆస్పత్రులను కూడా ఎన్నింటినో చూచాను. పరూజ నికాన కార్యక్రమాలు బహుళంగా పాగిపోతున్నాయి. ఇవి అన్నీ పన్ను ముగ్ధుణ్ణి చేశాయి

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు పరూ పేశం జరుగుతూ వుండగా నేను అక్కడి వెళ్ళాను. కాశ్మీర్ లో వున్నంత మత సామరస్యం భారతదేశంలో మరి ఎచ్చటా లేదని అక్కడ అంతా వాళ్ళు చెప్పారు. మాకోలిందు చేశారు. దానికి 1500 మంది దాకా అతిథులు వచ్చారు అన్నమతాలవారు వారిలో వున్నారు ఎంతో సులభాగా వున్నారు.

కాశ్మీర్ కార్మిక సాయకులను గూడా నేను కలుసుకున్నాను అక్కడి కార్మిక పోద్యమం ఎంతో సాధనమైంది.

కాశ్మీరులోయా ప్రజలకు బహుళండమైన సౌకర్యాలు జరుపుతున్నారు ప్రభుత్వంఎంతో మంచిగా పనిచేస్తోంది.

నేను చూసిన దాన్ని బట్టి యీ ఇక్కడ ప్రభుత్వం సమర్థంగా పాలిస్తోందని తేలిపోతోంది. అంతా ప్రజాస్వామిక పద్ధతులలో వుంది. గ్రామ పాయిదాకా స్థానిక స్వపరిపాలన వుంది కాశ్మీర్ భారతదేశంలో చేరిపోయినట్లేనన్న భావం బాగా కల్గింది." అని అట్లీ అన్నారు.

కాశ్మీర్ ప్రధాని ప్రకటన

శ్రీనగర్‌కు 40 మైళ్ళదూరంలో వున్న హంద్వారా అనే పోట బహుళండమైన బహిరంగసభలో మాట్లాడుతూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ బక్షీ కాశ్మీర్ భారతదేశంలో చేరిపోయినట్లేనని, ప్రపంచంలో ఎవ్వరు ఇక తమ అనుబంధాన్ని విడదీయలేరని స్పష్టంచేశారు. భారతదేశంలో చేరినందువల్ల మేము బాగుపడుతున్నాము అన్నారు. కాశ్మీర్ భద్రతనాన్ని తేల్చడానికి జనవాక్యగ్రహణం జరగాలన్న వాదాన్ని శ్రీ బక్షీ ఈ సందర్భంలో గట్టిగా ఖండించారు. ఇప్పుడు ఇక ఆ జనవాక్యం అనవసరమన్నారు.

జపాన్‌లోని బ్రిటిష్ సైన్యాల నిర్గమనం

క్యూరె (దక్షిణ జపాన్), నవంబర్ 25: జపాన్‌లోని ఆఖరు జట్టు బ్రిటిష్ సైనికులు శెనివ్వా అనే యుద్ధనౌకలో స్వదేశానికి వెళ్లిపోయారు.

వీరి నిష్క్రమణతో కామన్వెల్త్‌తో జపాన్‌కు 11 సంవత్సరాలుగా ఉన్న సంబంధం తీరిపోయింది.

బ్రిటిష్ సైనికులను వివాహం చేసుకున్న 18 మంది జపాన్ మహిళలు కూడా బ్రిటన్‌కు వెళ్లిపోయారు.

హంగరీ కార్మిక అభ్యర్థనలు

సంప్రదింపులకు ప్రభుత్వ సమ్మతి

వియన్నా, నవంబరు 25 : బుడాపెస్టు కార్మిక సమితి కోర్కెలు ప్రతిపదికగా వారితో రాజీ సమాలోచనలకు హంగరీ ప్రధానమంత్రి శ్రీ కాదార్ ఆమోదించారు.

ఆ సమితి కోర్కెలు ఇవి. (1) ఇమ్రి నాజ్ తిరిగి ప్రధానమంత్రి కావాలి (2) స్వతంత్రమైన ఎన్నికలు జరగాలి. (3) రష్యాబలాలు వెళ్లిపోవాలి.

నాజ్ ఏమైనట్లు!

అయితే శ్రీ నాజ్ ఎక్కడవున్నది ఇంకా తెలియడంలేదు. ఇతణ్ణి రష్యనులు ఎత్తుకుపోయారని యుగోస్లావ్‌లు అంటున్నారు. హంగరీ ప్రభుత్వం ఆయన్ను స్వంతప్రార్థనపై కారం దుమేయారు పంపాము అంటున్నది. శ్రీ నాజ్ దేశంనుంచి వెళ్లిపోతే, ప్రపంపోయినట్లు అరంకాదని ప్రధానమంత్రి శ్రీ కాదార్ ఇవ్వాళ్లి చెప్పారు.

కార్మికసమితివారు ఇవ్వాళ్లి శ్రీ కాదార్‌ను శ్రీ నాజ్ మనూర్చిప్రశ్నించారు. ఆయన్ను కలుసుకోడానికి ఒక ప్రతినిధి బృందాన్ని పంపుతాము అన్నారు.

యుగోస్లావియా ఆక్షేపణ

యుగోస్లావియా ఈ నాజ్ ఉదంతాన్ని గురించి, రష్యా, హంగరీలకు అభిక్షేపణలు పంపింది. ఇంకా జవాబు అందలేదు త్వరలోవస్తాయని వెల్గ్రేడ్ భావిస్తున్నది.

శ్రీ నాజ్ ఉదంతంతో ప్రభుత్వానికి తీరనివి హాని వాటిల్లిందని యుగోస్లావ్ కమ్యూనిష్టుపార్టీ పత్రిక బోర్బా వ్రాసింది

ప్రముఖ ఉద్యోగి పరారి

శ్రీ నాజ్ ప్రభుత్వంలో పనిచేసిన ఒక ప్రముఖోద్యోగి ఆస్ట్రియాకు పారిపోయి వచ్చాడు. రష్యావారు హంగరీ యుగోస్లావియా సరిహద్దుల పాడుకున 20 పటాలాల సాయుధశకట పదాతిని నిల్పారని, ఆస్ట్రియా హంగరీ సరిహద్దులను మూసివేస్తున్నారని ఈయన చెబుతున్నాడు.

అనేకులు అరెస్టు

జరిగిన మూడురోజులలోను రష్యావారు, హంగరీ రహస్య రక్షకభట బృందంవారు కలిసి బుడాపెస్టు అనేకమంది ప్రముఖ రాజకీయ వేత్తలను అరెస్టుచేశారు. వీరిలో హంగరీ మాజీ అధ్యక్షుడు డా॥ జోల్టన్ తిల్డీగూడా వున్నట్లు తెలుస్తున్నది హంగరీనుంచి కొందరీకులై వస్తున్నవారు చెబుతున్న దాన్నిబట్టి అక్కడ రష్యన్‌లకు, హంగరీవారికి మధ్య ఇంకా యుద్ధం సాగుతూ వేవుంది.

ప్రపంచశాంతి మహాసభవారు హంగరీనుంచి రష్యా సేనలను ఉపసంహరించాలంటూ నేడు ఒక ప్రకటన చేశారు. రష్యా సేనలను సహాయం కోసం హంగరీ పిల్వడంలో అర్థం వున్నదని, అట్లా పిల్వడం వ్యాయం అని రుమేనియా ప్రభుత్వం, కమ్యూనిష్టు పార్టీ ప్రతినిధి వర్గం అన్నట్లు బుఖరెస్టు రేడియో ప్రకటించింది.

భారత ప్రతినిధి రాక

భారత ప్రధానమంత్రి ప్రత్యేక ప్రతినిధి డా॥ జగన్నాథ్ ఖోస్లా నేడు బుడాపెస్టు చేరుకున్నారు ఆ వెంటనే కొలంలో దేశంలో పర్యటనభారం బయలు దేరారు డా॥ఖోస్లా ఈ పర్యటనలో యుద్ధ బాధిత ప్రాంతాలను అన్నింటిని ఆయన లోకిస్తారు. రేపు హంగరీ ప్రభుత్వాన్ని కలుసుకుంటారు.

లండన్ భారతీయుల సహాయం

లండన్‌లోని భారతీయులు హంగరీ యుద్ధబాధితుల సహాయార్థం 80 పౌనులు పంపించారు.

హంగరీ ప్రభుత్వం అనుమతి లేకుండా బుడాపెస్టులోని అమెరికా ప్రతినిధి కార్యాలయం (లెగేషన్) స్వంత రేడియో ట్రాన్స్‌మిట్టర్లను ఉపయోగించి సందేశాలు హంగరీ ప్రభుత్వం అమెరికాకు అభిక్షేపణను అందజేసింది హంగరీలో అల్లర్లు కొలంలో అవసరం కొద్దీ రెండు పార్టు మాత్రం కొనువాడామని, ఇప్పుడు ఇక వాడటం లేదని అమెరికా వారు అంటున్నారు.

బ్రిటన్ ఫ్రాన్సులపై ఆంక్ష పెట్టవలసివస్తుంది

ఆసియాఫ్రికా రాజ్యాల వైఖరి: రష్యాను వదిలితే ఆస్వాన్‌కు అమెరికా సహాయం

ఆసియా ఆఫ్రికారాజ్యాలకు అమెరికా మద్దతు

న్యూయార్కు, నవంబరు 25: ఈజిప్టు భూభాగంనుండి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలు వైదొలగనందుకు ఈ దేశాలను అభిశంసిస్తూ నిన్న సమితి చేసిన రెండవ తీర్మానాన్ని కూడా నిర్లక్ష్యంచేస్తే, దురాక్రమణదారులపై ఆర్థిక ఆంక్షలు ప్రయోగించాలని ఆసియా, ఆఫ్రికారాజ్యాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులలో ఈ ప్రతిపాదనకు అమెరికా కూడా అనుకూలంగానే వ్యవహరిస్తుందని తెలుస్తోంది.

ఈజిప్టు భూభాగంనుండి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలు "తక్షణమే" వైదొలగాలన్న ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానానికి అమెరికా అనుకూలంగా ఓటు చేయవలంతో, అమెరికా విదేశాంగ విధానంలో పూర్తి మార్పు వచ్చిందని భావిస్తున్నారు. యీ తీర్మానం సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జి మాట్లాడుతూ "ఈ తీర్మానంలోని ప్రతి అంశమూ అమెరికా విధానానికి అనుగుణంగా ఉంది" అని స్పష్టం చేశారు.

విదేశాంగశాఖలో తర్జనభర్జనలు

అమెరికా విదేశాంగశాఖలో తీవ్ర వాదోపవాదాలు జరిగాకే ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానాన్ని సమర్థించాలని నిశ్చయించారు. ఈ తీర్మానానికి అనుగుణంగా ఓటుచేస్తే, ఇంతవరకూ బ్రిటన్, ఫ్రాన్సులతో ఉన్న మైత్రికి విఘాతం కలుగుతుందనీ, వీరిని దూరంచేసినట్లవడం మంచిది కాదనీ కొందరు వాదించారట కాని ఈజిప్టులో బ్రిటన్, ఫ్రాన్సుల చర్యను ఎంతమాత్రం సమర్థించడానికి వీలులేదనీ, ఈ విషయంలో వీరు చేసిన తప్పును ప్రతిఘటించవలసిందేనని మరి కొంతమంది అన్నారు. వివిధ అభిప్రాయాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి ఈజిప్టు సమస్యపై బ్రిటన్, ఫ్రాన్సులతో కలిసి వ్యవహరించడానికి వీలులేదన్న వాదానికే బలం చేకూరింది ఈ తీర్మానానికి అమెరికా అనుగుణంగా ఓటు చేసి, బ్రిటన్, ఫ్రాన్సు, చర్యకు నిరసన తెలియజేసింది. ఇప్పుడు వచ్చిన మరో ప్రశ్న ఏమంటే - ఈ తీర్మానాన్ని కూడా బ్రిటన్, ఫ్రాన్సులు ఖాతరు చేయకుండా తమ సైన్యాలను వెంటనే ఈజిప్టునుండి కదపకపోతే అమెరికా ఏంచేస్తుంది?

లాయిడ్ పినోలకు ఐసెన్‌హోవర్ నిరాకరణ

ఈజిప్టు విషయంలో అమెరికా అస్వస్థుడు ఐసెన్‌హోవర్ అవలంబిస్తున్న వైఖరి పూర్తిగా స్పష్టమైపోయింది. ఈమధ్యనే వాషింగ్టన్ వచ్చిన బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ లాయిడ్‌ను ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ పినోను చూడడానికి ఐసెన్‌హోవర్ ఎలాంటి ఆసక్తిగా లేకుండా నిరాకరించాడు. ఈవిషయం సమితి ప్రతినిధులలో చాలా ముఖ్యమైన చర్చనీయాంశమైంది ఆసియా, ఆఫ్రికా రాజ్యాలపట్ల అమెరికా నూతన విధానాన్ని అవలంబిస్తుందని వీరు అంటున్నారు.

సమితిలో ప్రస్తుతం ఆసియా ఆఫ్రికా రాజ్యాలు చాలా బలంగా ఉన్నాయి. ఎందుచేతనంటే మొత్తం 79 దేశాలలోను ఇరవై ఆరు దేశాలు ఆసియా, ఆఫ్రికాలకు చెందినవి. మరో విషయం ఏమంటే ఈ దేశాలలో ఇదివరకు కొంత అభిప్రాయ భేదాలున్నా, ఇప్పుడు అన్నీ ఒక్కతాటిపై పడుతున్నాయి. వీటిని కమ్యూనిస్టుదేశాలు కూడా సమర్థిస్తున్నాయి. అందువల్ల సమితిలో వీటి బలం అధికమైంది. ఇంతవరకూ దక్షిణ అమెరికా రాజ్యాలు చూచిన స్థానంలో ఇప్పుడు ఆసియా, ఆఫ్రికారాజ్యాలు ఉన్నాయి సమితిలో ఏ తీర్మానం నెగ్గాలన్నా ఈ దేశాల సహకారం అవసరం. ఈ దేశాలు కావాలంటే ఎలాంటి తీర్మానాన్నయినా ఓడించవచ్చు

దురాక్రమణకు ప్రతిఘటన

భారతదేశం పాత్ర అద్వితీయం

న్యూయార్కు, నవంబరు 25: ఆసియా, ఆఫ్రికారాజ్యాల తీర్మానాన్ని అమెరికా సమర్థించిందేకాని అసలు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడం, అవరోధాలను ఎదుర్కొనడం, ఓటు తీసికోవాలని పట్టు పట్టడం, మొదలైన పనులన్నీ భారతప్రతినిధే దక్కదిడ్డాయి. దురాక్రమణదారులు సైన్యాలను వెంటనే ఉపసంహరించాలన్న ఆసియా, ఆఫ్రికారాజ్యాల తీర్మానానికి ప్రాముఖ్యం తీయకపోతే, కాలువ మరమ్మతులకు సహకరించిన తీర్మానాన్ని ఈ రాజ్యాలు ప్రతిఘటిస్తాయని కూడా శ్రీ మీనన్ హెచ్చరిక చేయవలసి వచ్చింది. బెల్జియం ప్రతినిధి ప్రతిపాదించిన సవరణను అంగీకరించడానికి వీలులేదనీ, దీనివి ఆమోదిస్తే తీర్మానం ఉద్దేశమే మారిపోతుందనీ కూడా శ్రీ కృష్ణ మీనన్ హెచ్చరించారు. సవరణ వీగిపోయింది. తీర్మానం నెగ్గింది. భారతదేశం ప్రతిపాదనలు ఒక్కదురాక్రమణదారులకు మినహా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండడంవల్ల, సమితిలో భారతదేశం ప్రముఖస్థానం వహిస్తోంది.

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానాన్ని ఆమోదించి, అమెరికా నైతికంగా బలం సంపాదించుకుంది. ఈ తీర్మానాన్ని ఆమోదించకపోతే అమెరికా ప్రతిష్ఠ గంగపాలు కాగలదనే భావించారు. హంగరీపట్ల అమెరికా విధానానికి ఆసియా, ఆఫ్రికారాజ్యాల పక్షం కారంకూడా ఉండవచ్చునని అనుకొంటున్నారు.

భారతదేశంతో అమెరికా చెరిక

శీతకాలంగాబట్టి నూనె ఎక్కువగా కావాలని యూరప్ దేశాలు అమెరికాను పదేపదే కోరుతున్నాయి. కాని ఈజిప్టు నుండి బ్రిటను, ఫ్రాన్సుల సైన్యాలు వైదొలగనిదే నూనె సరఫరా చేయరాదన్న అమెరికావిధానంలో ఇంతవరకూ ఎలాంటి మార్పూ లేదు.

ఈజిప్టునుండి దురాక్రమణ చేసిన మిత్రరాజ్యాలను వెడలగొట్టాలని అమెరికా పట్టుపట్టడం చాలా రాజ్యాలతో పూర్తిగా బంధాలు తెంచుకోవడమే నని అంటున్నారు. ఈ అభిప్రాయమే నిజమైతే, భారత, అమెరికా దేశాల మధ్య ఏకీభావం అధికం కావడం సహజం. వచ్చే నెలలో నెహ్రూ, ఐసెన్‌హోవర్‌ల సంప్రదింపులలో అమెరికా విధానం స్పష్టం కాగలదు.

నెహ్రూ ప్రకటనకు సమితిలో హర్షం

ప్రస్తుత ప్రపంచపరిస్థితి చేయిదాటిపోతోందనీ, ఒక మహాయుద్ధం వచ్చే వాతావరణం వ్యాపిస్తోందనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటనకు సమితి సభ్యులు హర్షం తెలిపారు

నెహ్రూ, ఐసెన్‌హోవర్‌ల సమావేశం జరిగేముందు నైనా, భారత ప్రధానుల సమావేశానికి సమితిసభ్యులు అత్యధిక ప్రాముఖ్యంఇస్తున్నారు ఈ నెల 28 వ నైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై భారత పర్యటనకు వస్తున్నారు.

బుద్ధ జయంతి, సమితి విద్యా సంస్థ సమావేశాలకు హాజరైన ప్రతినిధులు నెహ్రూ, ఐసెన్ హోవర్‌ల సమావేశంపై వివిధాలలోని భావాలను వ్యక్తం చేశారు. విరుద్ధ భావాలుగల దేశాల మధ్య సామరస్యం తదర్థపడేలోను ప్రపంచశాంతి పాన్ పనులోను భారతదేశ పాత్ర అద్వితీయమైనదని శ్రీ నెహ్రూ 1939 లో చేసిన ప్రకటనను ఒక ప్రతినిధి గుర్తుకు తెచ్చారు.

ఈజిప్టుతో అమెరికా బేరం.

కైరో, నవంబరు 25 : రష్యాతోగల ప్రస్తుత సంబంధాలను అమెరికాకు అనుగుణంగా సరిదిద్దుకొంటే, అస్వాన్‌డాం నిర్మాణంలో ఈజిప్టుకు అమెరికాసహాయం చేస్తుందని తెలుస్తోంది.

ఈ కట్టడానికి ఆర్థిక సహాయం చేసే విషయాన్ని గత కొద్దిరోజులుగా అమెరికా ఈజిప్టుకు సూచిస్తోందని పరిశీలకులు తెలిపారు.

ఈ సహాయం చేయడానికి అమెరికా ఏ షరతులను విధించిందీ తెలియదు. కాని రష్యాతోగల ప్రస్తుతసంబంధాన్ని మాత్రం అమెరికాకు అనుగుణంగా సరిదిద్దుకోవాలనిమాత్రం తప్పక కోరగలరని అంటున్నారు.

ఈ మూడవపై ఈజిప్టు ప్రభుత్వ అభిప్రాయం ఏమీ తెలియలేదు.

ఈ సంవత్సర ప్రారంభంలో అస్వాన్‌డాం ప్రాజక్టు నిర్మాణానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు దేశాలు ఈజిప్టుకు సహాయం చేస్తామని మాట ఇచ్చాయి. కాని ఈ సహాయాన్ని ఈజిప్టు రైలులో ఉపసంహరించుకొన్నారు అనంతరం నాయిజ్ కాలువను ఈజిప్టు ప్రభుత్వం జాతీయంచేసి, దీనిపైవచ్చే లాభాలతో అస్వాన్‌డాం నిర్మించదలచినట్లు ప్రకటించింది.

4 కోట్లడాలర్ల సహాయం

ఈ సహాయానికి కారణం చెప్పే విలువ నలల విషయంలో ఒప్పందం కుదిరితే పశ్చిమ జర్మనీద్వారా విద్యుచ్ఛక్తి, యంత్రాలను మొదలైనవాటిని ఈజిప్టుకు అమెరికా పంపే ఏర్పాట్లు చేస్తుందట కాగల ఆర్థికసహాయంకూడా ఇస్తానని అమెరికా సూచిస్తోందని అంటున్నారు. ఆర్థికంగా నాలుగుకోట్ల డాలర్ల సహాయం చేస్తానని అమెరికా సూచిస్తోందట.

నాయిజ్ కాలువను జాతీయం చేయడంతోనే, ఈజిప్టు, అమెరికా సంబంధాలు చెడిపోయాయి. కాని బ్రిటన్, ఫ్రాన్సుల పట్ల అమెరికా వహిస్తున్న వైఖరి దృష్ట్యా ఈ దేశాల మధ్య తిరిగి స్నేహ సంబంధాలు అధికమైనాయి. ఇదివరలో ఉన్నంతి పన్ని హింత్వం లేకపోయినా, పరిస్థితిలో చాలా మార్పు వచ్చింది వచ్చే కొద్ది వారాలలోనూ ఈ దేశాల సంబంధాలు స్పష్టం కాగలవని అంటున్నారు.

3 వేల ఈజిప్టు ప్రజలు మరణం

సయిద్ రేవుపై బ్రిటన్, ఫ్రాన్సు సంయుక్తదళ్ల దాడు వేలమంది ఈజిప్టు ప్రజలు మరణించారనీ, ఎనిమిది వేలమంది గాయపడ్డారనీ సయిద్ రేవులోని ఈజిప్టు గవర్నరు ప్రకటించాడు. ఈ వివరాన్ని తిరిగి నిర్మించడానికి ఒక కోటి రెండువేల లక్షల పౌనులు ఖర్చు కాగలదని కూడా ఆయన తెలిపాడు.

హామర్‌షెల్డ్ కైరో ప్రయాణం

కైరో, నవంబర్ 25 : సమితి కార్యదర్శి హామర్‌షెల్డు త్వరలోనే కైరో వస్తారని తెలుస్తోంది. ఈవిషయమై ఇంతవరకూ స్పష్టమైన కార్యక్రమం ఏమీలేదు. కాని అంతర్జాతీయ దళం కార్యక్రమ వివరాలను రూపొందించడానికి ఈయన కావచ్చునని అనుకొంటున్నారు.

ఈ కార్యక్రమాన్ని తయారు చేయడంలో సమితి సర్వసైన్యాధికారి శ్రీ బర్న్స్‌కు అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చిందని తెలుస్తోంది. ఈవిషయంపై వ్యాఖ్యానించడానికి ప్రభుత్వ పన్ని హితులు నిరాకరించారు. కాని సమితిదళ కార్యక్రమానికి సంబంధించిన అనేక విషయాలు ఇంకా స్పష్టంకావలసి ఉన్నవని తెలిపారు.

(5 వ పేజీ 4 కాలం చూడుడు)

ప్రకటన

మచిలీపట్టణములో (కృష్ణాజిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత భాగ్యతిపై నిర్భయించుటకొరకు శ్రీ కె శివ రామయ్యగారి స్థానే శ్రీ పరింపాటి జయరాంకెట్టిగారిని మా న్యూస్ బండరుగా 11 9 1956 మొదలు నియమించియుంటిమి.

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఇప్పుడు ప్రదర్శింపబడుచున్నది
రోజూ మ 3½ సా 6 15, రా 9 30 గంటకు
సెలెక్ట్ సుదాసు
సతీ నాగకన్య (సతీసులోచన)
కాగణం:
విరూపరాయ్, మనోహర్ దేశాయ్, మహిపాల్

1956
హిందూవారసత్వచట్టము
సులభమగు తెలుగులో విపులమగు వ్యాఖ్యానముతో పరిశ్రాంత తీర్పులతో చక్కని ఉదాహరణలతో ప్రతి హిందువునకు అత్యవసరమైన గ్రంథము.
160 పుటలు వెల రూ 2-0 0.
(పోస్టేజి 0-12-0)
వలయువారు: లా రిపోర్టరు, బాపట్ల.

శ్రీ ద్వారంపూడి బసిరెడ్డిగారు 12-11-1956 తేదీని స్వర్గస్థులైన సందర్భమున బంధుమిత్రుల హితభూతులకు వారి పతీమణి, వారి భావమరది కోటాల పేర్రెడ్డి గార్లు కృతజ్ఞతి తెలుపుదు, ప్రతివారికి ప్రత్యేకముగా వ్రాయలేక పోయినందున్నుతుమింద కోరుచున్నారు

రూ. 5-4-0.
పెట్టుబడితో
రూ. 11075-4-0
పోస్టల్ మనియార్డర్ల ద్వారా పొందండి అనేక లక్షలమంది సభ్యుల క్రింద చేరి లాభమును పొందుచున్నారు.
విచారణీపద్ధతి—వెంటనే చేరుడు.
వివరములకు: అ 2. పోస్టల్ స్టాంపులతో ఈ దిగువ వారికి వ్రాయండి
The Fortune Link Coy Reg No 247
P O Box No 4 North Tower View
TINNEVELLY TOWN (S I)

వేలము నోటీసు
ఈ క్రింద సుదివారింద బడిన వివరములు గల ఒక పాత పోలీసు లారీ కొనబడి జిల్లాపోలీసు ఆఫీసుపద్ద 10-12-56 తేదీ ఉదయం పదకొండు గంటలకు కాకినాడ జిల్లాపోలీసు పెరవపల్ అనే పైంటు దొరవారి సమక్షమున వేలం వేయబడును. పదరు వేలములో ఎవరు హెచ్చుగా పాడుకొందురో వారు తక్షణము పాట పొమ్ములో కొలత తంకు సొమ్ము జిల్లాపోలీసు ఆఫీసులో జమ కట్టవలయును. శేషించిన ధనము గుంటూరు శ్రీ ట్రాన్సుపోర్టు కమీషనరు వారి పుత్తరపులైన ఒక వారము దినములలో కట్టవలయును. అటు కట్టని దొడల ముందు కట్టబడిన డిపాజిట్టు ధనము కోల్పోవుటయేగాక తిరిగి వేలం వేయుటవల్ల గవర్నమెంటు వారికి కలిగే నష్టమునకుకూడ బాధ్యులగుదురు.
1. లారీ వివరములు -ఫోర్డు, 1942 మోడలు, ఓపెన్ టైపు
2 ఎప్పుడు కొన్నది: 15 9-1947.
ఎన్ని మైళ్లు తిరిగినది: 76,699
జిల్లా పోలీసుసూపరింటెండెంటు
తూ గో కాకినాడ.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాస్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (వార్తు) సి పి డబ్ల్యు డి; కీల్పాక్, మద్రాసు 10, వారు, సి పి. డబ్ల్యు డి, ఎస్ ఇ ఎస్; మరియు లోకల్ సి డబ్ల్యు డి; వారిచే ఆమోదింపబడి తగిన అర్హత గలిగిన కంట్రాక్టర్ల నుండి "విజయవాడలో అనికటూట్సు మరియు సెంట్రల్ ఎక్స్ఛేంజు కంటైన్డు బిల్డింగ్ నిర్మాణమునకు" సీలు చేసిన టెండర్లు 12-12-56 మరి 3 గంటల వరకు అందుకొనబడి, అదేరోజున సా 3-15 గంటలకు తెరవబడును. ఎస్టిమేటు మొత్తం రు 4,01,592 బయానా మొత్తం రూ 10,000/- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిటుచేసి, పొందిన చలాను టెండరుకు జతపరచవలెను. టెండరుఫారములు ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసు నుండి ఆఫీసు పనిచేయు దినములలో పొందవచ్చును. పదరు ఫారములు ది 8-12-56 మరి 1 గంటవరకు ఫారము 1 టికి రూ. 15 చెలించి పొందవచ్చును. (ఈ డబ్బు వాపసు యివ్వబడదు. రొక్కరూపముననగాని, లేక ట్రజరీ చలానుల ద్వారాగాని బయానా సొమ్ము డిపాజిటు చేయని కంట్రాక్టర్ల టెండర్లు ఎంతిమాత్రము అంగీకరింపబడవు.
DA-880(27)

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితం: 1923)
సభ్యులకు సాధారణ నోటీసు
1956 కంపెనీల చట్టములోని సెక్షను 310: 388 లోని వివరణము మనుసరించి, జనరల్ మేనేజరువకు ఇతరసిబ్బందితో పాటు స్పెషల్ బోనస్ యిచ్చుటను కేంద్ర ప్రభుత్వమువారి ఆమోదము పకై 1956, కంపెనీల చటము 412(2) (ఎ) సెక్షను ప్రకారం, నోటీసు పంపదలచియున్నామని యిందు నంట నోటీసు యివ్వడమైంది.
(బోర్డు అనుమతితో)
మచిలీపట్టణం, 22 11-56 } ఇ రామచంద్రమూర్తి జనరల్ మేనేజరు.

రాష్ట్ర వార్తలు

గుంటూరు

కోటరీక్లబ్బు ఆధ్వర్యాన 21 వ తేదీ డాక్టర్ రామ్ బండారికి (హైదరాబాదు కోటరీక్లబ్బుకు చెందినవారు) రెడ్ క్రాస్ భవనంలో విందు జరిగింది శ్రీ ఎం సుందర్రావు అధ్యక్షతన సహించారు. శ్రీ బండారి కోటరీ ఉద్యమ ఆశయాలు వివరించి, అంతర్జాతీయ కోటరీ ఇచ్చిన విద్యార్థి వేతన సహాయముతో త్వరలో అమెరికా వెళ్ళమన్న క్లబ్ సభ్యుడు శ్రీ జె. యస్ కె మూర్తిని అభినందించారు డాక్టరు వితలరావు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి

ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ సంఘ యూజమాన్యాన యిటీవల సభ జరిగింది జిల్లా కాబోయే దేశికమామణులు శ్రీ పి. కామేశ్వరరావు శ్రీమతి కాకుమాను సరోజిని మాట్లాడారు ముఖ్యంగా ఇటీవల హిందూ వారసత్వ చట్టంలో వచ్చిన మార్పులు వివరించారు.

పామర్రు

బోర్డు ఉన్నత పాఠశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ కలగర సుబ్బారావు అస్వస్థతతో 20 వ తేదీన పారమార్థిక సభ జరిగింది శ్రీ మునిసూర్యేశ్వరం వరసింహరావు హాస్యరసాన్ని గూర్చి మాట్లాడారు. ఆయన తమ ప్రసంగంలో కళాక్రియ, అర్థక్రియ, భావక్రియలు లైన హాస్యాన్ని ఉదాహరణ పూర్వకంగా వివరించారు.

నిడదవోలు

జిల్లాలోని నీటిపరుపరాశాఖ ఉద్యోగులు ఇటీవల 600 మంది బీదప్రజలకు సంతర్పణ చేశారు. జిల్లా నీటిపరుపరాశాఖాధికారి శ్రీ సుబ్బారావు, ఏలూరు, తణుకు, పరపాపురంనుండి సహాయక ఇంజనీర్లు శ్రీయుతులు వీరభద్రరావు, హనుమంతరావు, కామేశ్వరరావు, పర్యవేక్షణ ఈ పండర్భంలో ఇక్కడకు వచ్చారు.

కానూరు

హిందూమత ప్రచారకుడు శ్రీ ప్రభాకర ఉపాధ్యాయ పండితుడు సుమారు నెలరోజులనుండి ఉపన్యాసాలిస్తున్నారు. ఇక్కడ, పడిపల్లి గ్రామాలలో ప్రచారకసంఘాలు ఏర్పడ్డాయి. ప్రతి ఆదివారం అనేకమంది స్త్రీ, పురుషులు, బాలబాలికలు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. హిందూధర్మ విశిష్టతను గ్రహించి ఈ గ్రామంలో సుమారు 50 మంది క్రైస్తవులు తిరిగి హిందూమతాన్ని స్వీకరించారు.

ముంగండ

శ్రీ పండితరాయ యువజన సమితి గ్రంథాలయాన్ని ఇటీవల జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ సుందరనీడి సత్యనారాయణ పరిశీలించారు. వారి వెంట ప్రాంతీయ అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ వత్తిపాటి హనుమారావు తదితరశాఖల ఉద్యోగులు ఉన్నారు సమితి కార్యదర్శి శ్రీ కూచి గోపాలకృష్ణరావు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సుపర్ణ సూర్యనారాయణ, గ్రామపెద్ద శ్రీ పడింపలి సుబ్బరావు వారికి స్వాగతం చెప్పారు ప్రణాళిక శాఖవల్ల గ్రామానికి చేకూరిన ప్రయోజనాలను శ్రీ సత్యనారాయణ వివరించారు

కొల్లూరు

అజాద్ బోర్డు ఉన్నత పాఠశాలలో 19,20 తేదీలలో డాక్టరు తంగిరాల వెంకట నారాయణశాస్త్రి ఆంధ్ర భాషలో తాము చేసిన పరిశోధనలను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ చీరాల శ్రీరాములు శ్రీ శాస్త్రి పరిశోధనలను ప్రశంసించారు. పురప్రముఖులు ఆయనకు తమ గృహాలలో సత్కారాలు చేశారు.

ఏటికొప్పాక

పందదార ఫ్యాక్టరీ ఆవరణలో ఇటీవల శ్రీ చింతలపాటి వెంకట సుదర్శన రాజు యాజమాన్యాన సహకార పద్ధతి హోత్సవాలు జరిగాయి ఫ్యాక్టరీ ఇంజనీరు శ్రీ జి. వి నారాయణరావు పతాకోత్సవం జరిపారు శ్రీ బి సత్యనారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది పలువురు ప్రముఖులు ప్రసంగించారు. కార్మికులు ఆటల పోటీలలో పాల్గొన్నారు.

గణపవరం

జాతీయ నికాపకేంద్ర యాజమాన్యాన ఆర్థవరం గ్రామంలో ప్రజలిచ్చిన విరాళాలతో ఏర్పాటుచేసిన పశు ప్రథమచికిత్సా కేంద్రానికి 22 వ తేదీన జిలా పశువైద్య శాఖాధికారి శ్రీ అబుల్ ఖాదర్ ప్రారంభోత్సవం జరిపారు. సభలో ఆయన పశుసంపద, కోళ్ల పెంపకం గురించి ప్రసంగించారు.

వ్యవసాయ కరాలీ సహకార సంఘాలు

హైదరాబాదు, నవంబరు 24 వ్యవసాయకూలీ సహకారసంఘాల ఆధీనంలోని ఏ భూమినీకూడా పశువుల మేరకోసం వేలంవెయ్యకుండా ఏర్పాటు జరిపిందనలేనిదిగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కళా వెంకటరావుగారలకు శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, కూడవెల్లి బసవపున్నయ్యగారలు విజ్ఞప్తిచేశారు.

పన్నెండు వేల ఎకరాల లంక భూములలో మూడోవంతు పశువుల మేతకోసం వేలం వేయించాలని ప్రభుత్వం లాగడి నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ని అమలు జరిపించవద్దని విరిద్దరూ ఇప్పుడు ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయతీఎన్నికలు

వివిధ పంచాయతీలకు దిగువ సభ్యులు ఎన్నికయ్యారు.

కుచ్చళ్ళపాడు

శ్రీయుతులు గాజుల రామయ్య, గాజుల వెంకటసుబ్బారావు, కాడిశెండి బాపయ్య, తూమాటి కోటయ్య, గాజుల రామలింగయ్య, కాడిశెండి వాగేంద్రయ్య, గాజుల నారాయణమూర్తి

సత్తెనపల్లి

అధ్యక్షుడు శ్రీ అన్నం వెంకట నారాయణగుప్త

పుత్తూరు

ఉపాధ్యక్షుడు. శ్రీ కాలప్ప నాయుడు.

యలమంచిలి

సభ్యులు శ్రీమతి దండు పరమేశమ్మ, అధ్యక్షుడు. శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణ

గోపాలపట్నం

సభ్యులు: శ్రీమతి పల్లి బంగారమ్మ, అధ్యక్షుడు: శ్రీ దంతులూరి సూర్యనారాయణరాజు.

రేగుపాలెం

సభ్యులు: శ్రీమతి ఎస్ నూకాలమ్మ; అధ్యక్షుడు: శ్రీ రాజాన కన్నయ్య.

పులిపర్తి

సభ్యులు శ్రీమతి కర్రి బంగారమ్మ, అధ్యక్షుడు శ్రీ కర్రి పవ్వాసి

కుమారపురం

సభ్యులు: శ్రీమతి గుడ్లి అప్పయ్యమ్మ, అధ్యక్షుడు: శ్రీ పీలాపు అప్పారావు

కందిపూడి

సభ్యులు: శ్రీమతి పశాన వారమ్మ, అధ్యక్షుడు శ్రీ పక్కా అప్పారావు.

పెంటకోట

అధ్యక్షుడు శ్రీ చిక్కాల దొరయ్య

దుప్పితుర్రు

అధ్యక్షుడు శ్రీ దేశంశెట్టి అప్పలస్వామి

కొమ్మనవారిపల్లె

అధ్యక్షుడు: శ్రీ చింతగింజల నాగమునయ్య

బోటుమీదిపల్లె

అధ్యక్షుడు: శ్రీ పన్నపనేని వెంకటయ్య

రాళ్లచెరువు

అధ్యక్షుడు: శ్రీ రంపా రంగారెడ్డి

కొర్లకుంట

అధ్యక్షుడు. శ్రీ పి. వి. గంగిరెడ్డి.

శెట్టిగుంట

అధ్యక్షుడు శ్రీ పయ్యాద్ ఖాదర్ మొదిన్.

వచ్చేనెల కంపెనీల చట్టం సలహా సంఘం రాక

హైదరాబాదు, నవం 25: కంపెనీల చట్టం సలహాసంఘ సభ్యులు నలుగురు, అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మరికొ ప్రత్యేకోద్యోగితో కలసి వచ్చేనెల 11 వ తేదీన ఇక్కడకు వస్తారు

18 వ తేదీన వారు ఇక్కడ నుంచి తిరిగి వెడతారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, నవంబరు 24 కృష్ణానదిలో నీరు ప్రస్తుతం ఆనకట్టపై 5-6 అడుగుల ఎత్తున ప్రవహిస్తున్నది

హైదరాబాదు ఉస్మాన్‌గంజ్ ధరలు

హైదరాబాదు, నవంబరు 26

	రు	రు
పప్పుబియ్యం	67	74½
దొడ్డుబియ్యం	51½	58½
పాల అక్కులు	55	65
19 నెంబరు బియ్యం	54	57
తెల్లజొన్నలు	50	56
మామిడి జొన్నలు	46	48½
ఎర్ర జొన్నలు	39	40½
పచ్చజొన్నలు	39	42½
పసుపు	65	70
ఎర్రకందులు	43½	49½
పెసలు	36	57¾
మినుములు	52	49
అలసందలు	40	42
శెనగ	39	42
మిరపఒరుగు	110	240
చింతపండు	48	70
పాత చింతపండు	28	38
ఉలిగడ్డ	9	20¾
గోధుమలు	55	64
ఎర్రగోధుమలు	50	52
నువ్వులు	105	127½
పత్తిగింజలు	29	31
తెల్లకందిపప్పు	—	—
చిన్న కందిపప్పు	57	58
మినపప్పు	76	80
పెసరపప్పు	68	70
పెసరపప్పు	50	60
శిరిశెనగపప్పు	78	79
ధనియాలు	64	67½
వెల్లిగడ్డ	9½	9½
జీలకర్రలు	41½	46
పలుకుసూజి	16¼	—
పెద్దకందిపప్పు	62	68
లంకపప్పు	47	48
పల్లీలు	46	51
కొత్తిర బియ్యం	58	54
శనగలు	44	47½

గత ఎన్నికలలో కమ్యూనిస్టు ఓటమి

ప్రజాస్వామిక పక్షాల కలయిక కారణం

హైదరాబాదు, నవంబరు 24:— ఆంధ్రలో 1955 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణం కాంగ్రెసు కృషికార్ లోక్, ప్రజాపార్టీల మధ్య జరిగిన ఎన్నికల ఒప్పందమేనని భారతీయ ప్రభుత్వ ఎన్నికల నిర్వహణ ప్రధానాధికారి సంఘం ప్రత్యేక పంచికలో వివరించింది.

అంతకు పూర్వం ఎన్నికలలో కాంగ్రెసు, కృషికార్ లోక్, ప్రజాపార్టీలు మూడూ విడివిడిగా పోటీ చేసినందువల్ల పోట్లు చీలినయి 1955 ఎన్నికలలో అట్లా కాక ఈ మూడు పక్షాలూ కలిసిపోయినందున ఎక్కువ స్థానాలను గెలుచుకోవడం జరిగిందని ఈ ప్రత్యేక పంచిక వివరించింది కమ్యూనిస్టుపార్టీ మొత్తం 169 స్థానాలకు పోటీ చేసి 15 స్థానాలను మాత్రమే గెలుచుకున్నది.

ప్రత్యేక పంచికలో ఇట్లా వున్నది "ఒక పోలింగు రోజుకూ మరొక పోలింగు రోజుకూ కొన్ని చాలా వ్యవధి ఇచ్చారు పోలింగు రోజులను, మొత్తం పోలింగు కేంద్రాలను తగ్గించేందుకు ఇకముందు శ్రద్ధవహించాలి. మొత్తం 17 రోజుల వ్యవధిలో కిందటి వారి ఆంధ్రలో అయిదురోజులు పోలింగు జరిగింది"

"మొత్తం 198 స్థానాలకూ 578 మంది అభ్యర్థులు పోటీ కాగా. ఇందులో 205 మంది ఇతరులను ఎన్నికల ఏజెంట్లుగా నియమించారు. మిగతా అభ్యర్థులు తామే ఏజెంట్లుగా వ్యవహరించారు. కేవలం నియంత్రణలను సంబంధించిన కారణాలవల్ల అభ్యర్థి పత్రాలను నిరాకరించారనీ, ఇతరులను ఏజెంటుగా నియమించినంతమాత్రాన అభ్యర్థి పత్రాలను నిరాకరించడము చిక్కులు ఏర్పడలేదన్న సమ్మకం మళ్ళీ అభ్యర్థులకు కలిగిందని దీనివల్ల నిరూపితమవుతున్నది"

"ఆంధ్రలో జరిగిన శాసనసభ ఎన్నికల వివరాలు మొత్తం 196 స్థానాలు కాంగ్రెసు అభ్యర్థులు ముగ్గురు పోటీ లేకుండా పోవడం ఎన్నికలు జరిపారు బడి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు ఊరేగింపులు చేశారు. (స్వ ని)

పార్టీ	పోటీచేసిన అభ్యర్థులు	గెలుచుకున్న స్థానాలు	డిపాజిటు పోయిన స్థానాలు	చెల్లిన వోట్లు	ఆయా పార్టీలకు వచ్చిన వోట్లు
1. కాంగ్రెసు	189	119	4	38,94,109	39 85%
2 కృషికార్ లోక్ పార్టీ	87	22	—	6 25,827	7 26%
3 స్వతంత్రులు	170	22	111	12,88 887	13 78%
4 కమ్యూనిస్టు	169	15	22	26 85,251	31 13%
5 ప్రజాసోషలిస్టుపార్టీ	45	13	13	4,81 666	5 58%
6 ప్రజాపార్టీ	12	5	—	2,40 884	2 79%
7. భారతీయ జనసంఘం	6	—	6	8,218	0 10%

"మొత్తం చెల్లిన వోట్లలో అరవయంతు వోట్లు రావందువల్ల చాలామంది అభ్యర్థులు ధరావతు సొమ్ము కోల్పోవడం జరిగింది ప్రజాపార్టీ, కృషికార్ లోక్ పార్టీల అభ్యర్థులెవరూ ధరావతు సొమ్ము కోల్పోలేదు భారతీయ జనసంఘం ఆరుగురు అభ్యర్థులూ ధరావతు సొమ్ము కోల్పోయినారు వోటర్లలో ఎక్కువమంది పార్టీ అభ్యర్థులనే బలపరుస్తున్నారుకాని స్వతంత్రులను బలపరచటం లేదన్నదిగమనించదగ్గ సంగతి"

"1955లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది అనిధిక్తమదరాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతి శాసనసభ్యులు 140 మంది ఆంధ్రరాష్ట్ర శాసనసభ్యులుగా వ్యవహరించారు. 1957 మే 2వ తేదీవరకూ ఆ శాసనసభ అధికారంలో ఉండవలసింది. కాని, 1954 నవంబరులో మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని సభ ఆమోదించినందున ఆ శాసన సభ రద్దయింది. అందువల్ల ఈ ఎన్నికలు జరిగినాయి."

"నియోజకవర్గాల నిర్ణాయక సంఘం కొత్తగా ఆంధ్ర శాసనసభకు 196 స్థానాలను కేటాయించింది షెడ్యూలు తరగతులకు ఇందులో 26 స్థానాలూ, షెడ్యూలు జాతులకు 5 స్థానాలూ కేటాయించారు. మొత్తం 167 నియోజక వర్గాలకూ 107 వోటర్లు వ మాదు కార్యాలయాలను ఏర్పాటు చేశారు మొత్తం 167 నియోజకవర్గాలలో 29 ద్విసభ్య నియోజకవర్గాలు. 138 మామూలు నియోజక వర్గాలు ఎన్నికల నిర్వహణకు మొత్తం 72,780 మంది ఉద్యోగులను నియమించారు మొత్తం 1,18,96 618 మంది వోటరు వీరిలో 56,69,264 మంది పురుషులు 1955 ఫిబ్రవరి 11 15,18 23,27 తేదీలలో ఎన్నికలు జరిగినయి"

"మొత్తం 950 మంది తరపున 2,168 అభ్యర్థి పత్రాలు దాఖలయినయి 25 పత్రాలను తోసివేశారు. 844 మంది ఉపసంహరించుకున్నారు పోటీలేకుండా ముగుసు ఎన్నికయినవారు ఈ విధంగా 193 స్థానాలకూ 578 మంది పోటీచేశారు."

"పోట జరిగిన నియోజక వర్గాలలో మొత్తం 1, 43, 40, 875 వోటు పోలయ్యే అవకాశం ఉన్నది నూటికి 60 14 మంది వోటు చేశారు 1952 లో అనిధిక్తి మదరాసు రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో నూటికి 55 2 మంది మాత్రమే వోటు చేశారు ఆంధ్ర ప్రాంతంలోని నూ డెంలో నూటికి 9 మంది వోటుచేశారు. వోటు చేసిన వారిలో నూటికి 46 14 మంది మహిళలు"

"1955 మార్చి మొదటి తేదీ 8 వ తేదీల మధ్య వోట్ల లెక్కింపు జరిగింది అంతకుముందు మూడిరి కౌంటింగు పోలింగులతో పూర్తి అయిన తరువాత ఈ మారి వోట్ల లెక్కింపు జరిగింది కాంగ్రెసు, కృషికార్ లోక్, ప్రజాపార్టీలు కలిసి శాసనసభ విశ్వాసకాంగ్రెసు పక్షాన్ని ఏర్పాటుచేయడంవల్ల కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీ లమధ్య ప్రధాన పోటీ ఈ ఎన్నికలు జరిగింది"

అంతకుముందు కమ్యూనిస్టుల కోటగా 'ఆంధ్ర' ప్రాంతం నిలుపుకొన్నదుకు ఈ ఎన్నికల పట్ల 'ప్రపంచమంతటా కుతూహలం కలిగింది. మొత్తం 196 స్థానాలలో కమ్యూనిస్టులకు 15 స్థానాలు మాత్రమే వచ్చినయి అయితే ఆ పార్టీకి మొత్తం 26, 85, 251 వోట్లు వచ్చినయి నూటికి 31 13 వోట్లు వచ్చినయి 1952 లో నూటికి 19 6 వోట్లు మాత్రమే ఆపార్టీకి వచ్చినయి ఈ ఎన్నికల నిర్వహణకు మొత్తం రు 85, 18, 000 ఖర్చయింది"

భాషా రాష్ట్రాల ఏర్పాటు
బహు భాషా రాష్ట్రాల కోసమే

హైదరాబాదు, నవంబరు 23 "జాతీయ భావ హిందీని దేశవ్యాప్తంగా సర్వప్రజలు అర్థం చేసుకోవలిగినదాదు ఒకభాషారాష్ట్రాలు ఏర్పడటానికి అభ్యంతరం ఉండదు ఆ ఉద్దేశ్యంతోనే భాషా ప్రయుక్తంగా ప్రస్తుతం దేశాన్ని పునర్వ్యవస్థీకరించడం జరిగింది" అని ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవాల సందర్భంలో విద్యార్థుల నుద్దేశించి అన్నారు

ఆయన తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "ప్రతివారూ పరిపాలనా వ్యవహారాలలో తమకర్తవ్యాలను సక్రమంగా నిర్వహించుకోగలిగేందుకు భాషారాష్ట్రాలు ఏర్పాటయ్యాయి మనమంతా హిందీని జాతీయ భాషగా గుర్తించాం. రాష్ట్రాలన్నింటిలోనూ ప్రజలు హిందీని నేర్చుకున్నాడు బహుభాషారాష్ట్రాలు ఏర్పడటానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు"

"ఈ విషయాన్ని గమనించి సంకుచిత ప్రాంతీయ భావాలను అలవరచుకోకుండా ఉండాలి మనందరిదీ ఒకే దేశమనే సంగతి మరచి పోకూడదు."

గ్రామీణులతో కలసి మెలసి తిరగండి
లోక్ సహాయ సైనికులకు విజ్ఞప్తి

హిందూపురం, నవంబరు 24 స్వయంగా పనిచేసుకుపోవడం నేర్చుకుని గ్రామాలలోని ప్రజలతో కలసిమెలసి వ్యవహరించి అభ్యున్నతికార్యక్రమాలకు సహాయ పడవలసిందిగా సేవా మందిరంలో లోక్ సహాయ సైనిక శిక్షణ శిబిరంలోని విద్యార్థులకు మైసూరు మంత్రి శ్రీ పూజారి విజ్ఞప్తి చేశారు.

మంత్రిశ్రీ కలూరు సుబ్బారావు తదితరులు స్వాగతం చెప్పారు సేవా మందిరం స్వర్ణోత్సవ సేవకులు సైనిక వందనం చేశారు అక్కడ జరుగుతున్న కృషిని మంత్రిశ్రీ కెప్టెన్ శ్రీ కొంతియ్య వివరించారు. లోక్ సహాయ సైనిక శిక్షణపట్ల మంత్రి శ్రద్ధాసక్తులకు శ్రీ కొంతియ్య కృతజ్ఞతి చెప్పారు

రాయలసీమ అరమరాలే సంఘం

కర్నూలు, నవంబరు 23 రాయలసీమ అరమరాలే సంఘం సమావేశమై దిగువ కార్యవర్గం ఎన్నుకున్నారు

అధ్యక్షుడు; శ్రీ వరదరసు వెంకటరావు, ఉపాధ్యక్షుడు, శ్రీ రెడ్డిదార్ తోలసీదాసు, సంయుక్త కార్యదర్శి, శ్రీ అవిట సుందరరావు, కార్యదర్శి; శ్రీ వరదరస జీవిలేశ్వరరావు, సభ్యులు, వరదరస జనుభారావు, రెడ్డిదార్ రామమూర్తి, రెడ్డిదార్ రాజారావు గారలు.

ఖమ్మంమెట్టులో నెహ్రూ జన్మదినం

జిల్లాకలెక్టర్ శ్రీయం ఎ హమీద్ అధ్యక్షతన బాలికోన్నత పాఠశాలలో జరిగిన బహిరంగసభలో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ తదితరులు ప్రముఖులు శ్రీ నెహ్రూ జీవితాంశాలను గురించి ముచ్చటించారు. పట్టణకాంగ్రెస్ తదితర సంఘాలకూడా శ్రీ నెహ్రూ జయంత్యుత్సవం జరిపారు బడి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు ఊరేగింపులు చేశారు.

కర్నూలు నీటిసరఫరా
మంత్రితో చర్చించాలని నిర్ణయం

కర్నూలు, నవంబరు 23 పురపాలక సంఘం శ్రీ మహబూబ్ అలీఖాన్ అధ్యక్షతన సమావేశమై నగరానికి నీటి సరఫరా అభివృద్ధి చేయవలసిన విషయాలగురించి యీ నెలాఖరున రానున్న ఆరోగ్యమంత్రితో ఒక ప్రతినిధివర్గం చర్చించాలని నిశ్చయించారు మంత్రికి పౌరసన్మానం జరపాలని తీర్మానించారు

పురపాలక సంఘ మేనేజర్లు, రెవిన్యూ అధికారులు, అక్కాంటెంట్లకు కలిసి ఒక సభార్థ సెట్ కాళ్ళ ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం జారీచేసిన పుత్తరవ్వను సమీక్షచేస్తూ అక్కాంటెంట్ జీతాలను రెవిన్యూ అధికారుల జీతాలకు సమంచేస్తూ సవరించాలని, తగురీతిగా ద్వితీయశ్రేణి అక్కాంటెంట్ జీతాలస్కేలును సవరించాలని కోరారు

విద్యుచ్ఛక్తి సరఫరాను ప్రభుత్వ స్వాధీనంచేసి పరిహారం పొందే విషయమై ప్రభుత్వంతో జరగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాల విషయం పరిశీలనకు మంత్రితో సంప్రతింపులకు టి కె ఆర్. శేర్మ, జె శంకరయ్య, సులాం మహమ్మద్ ఖాన్, కె సి తిమ్మయ్య, సుహమద్ గౌస్, గారలతో ఒక సంఘం నియమించారు

నగరంలో అక్కడక్కడ అందంగా నీళ్ళు చిమ్మే చిన్న కొలనుల నిర్మాణం విషయం పరిశీలనకు అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు, కమీషనరు, ఇంజనీరులతో ఒక సంఘం నియమించారు అన్ని వార్డుల నీటి అవసరాలు తీరే వరకు పబ్లాయిలు యివ్వరాదని నిశ్చయించారు

1955 56 లో మురికి పోయిన గ్రాంటు పరిశీలనకు టి కె ఆర్ శేర్మ, కె సుబ్రహ్మణ్యం, జె శంకరయ్య, మహబూబ్ అలీఖాన్‌లతో ఒకసంఘం ఏర్పరుస్తూ నివేదిక సమర్పించాలని కోరారు

మిట్టపల్లిలో గ్రంథాలయం
కొత్తగా ఏర్పాటు

వైరా, నవంబరు 21: మధిర తాలూకా, మిటపల్లి గ్రామములో "ఆంధ్ర సాహిత్య విజ్ఞాన సమితి (గ్రంథాలయం" ఈనెల 14 వ ఏర్పాటయింది

మధిరతాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొజాబాగభూషణంగారు, గ్రంథాలయంవద్ద పతాకోత్సవం చేశారు అనంతరం వేదోక్తంగా గ్రంథాలయానికి ప్రారంభోత్సవంజరిపారు ప్రారంభోత్సవానికి ప్రాంతీయ గ్రామసేవక్, శ్రీ బి బాలయ్య, వైరా సహకారశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ విఠల్ రావు తదితర అభివృద్ధిశాఖ ఉద్యోగులూ వచ్చారు.

శ్రీ కొజా బాగభూషణం అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు మోటమర్రి హనుమాన్ప్రసాద్ రాయల జానకీరామయ్య, జీలలక్ష్మి నరసింహారావు తదితరులు గ్రంథాలయం, వయోజన విద్య ఉపయోగాలనుగురించి వివరంగా ఉపన్యసించారు బహిరంగ సభకు చుట్టుపట్ల గ్రామాలనుండి చేలాది ప్రజలు వచ్చారు ఈ గ్రామములోని ఒక వయోజన పాఠశాలలో ప్రస్తుతం యాభైమంది విద్య నేర్చుకుంటున్నారు

గ్రంథాలయానికి యీ దిగువ పాలకవర్గం ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ కొండపల్లి సత్యనారాయణరావు, ఉపాధ్యక్షుడు-శ్రీ మువ్వా లక్ష్మయ్య, కార్యదర్శి శ్రీ రాయల జానకీరామయ్య సభ్యులు -శ్రీయుతులు కల్లుల వీరరాఘవశాస్త్రి, పసలూ అంకయ్యగుప్త, పరకపాపయ్యగుప్త, జీలల్ల వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి అప్పయ్య, పోట్లపిచ్చయ్య కీలం రామిరెడ్డి, డి హనుమంతరావు గారలు.

మిట్టపల్లి గ్రామంలో యువకర్షక సమితి

వైరా, నవంబరు 21: మధిర తాలూకా మిటపల్లిలో యువకర్షక సమితికి ఈ నెల 14 వ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొజా బాగభూషణం ప్రారంభోత్సవం చేశారు ఉత్సవాలలో వైరా అభివృద్ధి కేంద్రం ఉద్యోగులు పాల్గొన్నారు.

వైరా సమాజాభివృద్ధి శాఖ ఆధ్వర్యాన ఆటల పోటీలూ, శిక్షణదర్శనమూ జరిగినయి తల్లాడి, రామానుజపురం, నూతనకల్లు గ్రామాల విద్యార్థినీ, విద్యార్థులూ, స్థానిక విద్యార్థులూ పోటీలలో పాల్గొన్నారు.

శిక్షణదర్శ

బొండపల్లిలో అగ్నిప్రమాదం

విజయనగరం, నవంబరు 25: ఈ తాలూకా, కాంగ్రెసు సంఘ్యాయతులు శ్రీ తిమిరి వెంకటాచార్యులు ఈ విజ్ఞప్తి చేస్తున్నారు: "ఇటీవల ఈ తాలూకా, బొండపల్లి గ్రామంలో గొల్లపిల్లి, ఏతి పీఠి, అగ్నిప్రమాదములవల్ల, సుమారు 150 ఇండు, దాలా యిళ్లలోని ధాన్యం, బోర్లు, వగైరాలు కాలిపోయినవి. శ్రీ నమ్మి అప్పలస్వామి తాలూకు మేకలు 25 కాలిపోయాయి మొత్తం నష్టము పదివేల రూపాయి బండిపద్దువు హామ్ము నందు పేదవారే అవుట చేత ప్రభుత్వం సత్వరం తగుసహాయము చేయించి ఆపదలోనున్న పేదజనులను రక్షించగలందులకు కోరుతున్నాము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిహ్నం

హైదరాబాదు, నవంబరు 25 ఆంధ్ర ప్రభుత్వ చిహ్నము ఇకమీదట ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చిహ్నంగా ఉంటుంది.

అయితే దానిలో "ఆంధ్ర ప్రభుత్వం" అని, తెలుగు ఇంగ్లీషు, దేవనాగరి లిపులలో ఉన్న మాటలకు బదులుగా "ఆంధ్రప్రదేశ్" అనే పదాలు అమర్చుతారు.

హైదరాబాదు, నవంబరు 25 కాజీగూడా పరిశ్రమ యజమానులకూ, కార్మికులకూ మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించవలసిందని నగర పరిశ్రమల కార్మిక న్యాయస్థానాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరింది

యజమానుల గత నెల 6 వ తేదీన కర్మాగారాన్ని మూసివేశారు

శ్రీప్రకాశ్‌కు మద్రాసు పౌరుల వీడ్కోలు

రాజాజీ ప్రభృతుల ప్రశంస

మద్రాసు, నవంబరు 26 - బొంబయి గవర్నరుగా వెడుతున్న శ్రీ శ్రీప్రకాశ్‌కు నగర ప్రముఖులు, నిన్న సాయంత్రం కార్పొరేషన్ సేడియంలో పభి జరిపి ఘనంగా వీడ్కోలిచ్చారు. శ్రీ శ్రీప్రకాశ మద్రాసు గవర్నరుగా రాష్ట్రానికి చేసిన అమూల్య సేవను ఉద్గడిస్తూ పలువురు ఉపన్యసించారు. ప్రజల ఆదరాభిమానములు పొందిన గవర్నరు అని శ్రీరాజాజీ ప్రశంసించారు ఈ వీడ్కోలు సందర్భంలో బిందు అనంతరం పభి జరిగాయి.

సత్కారసభకు శ్రీ సి. రాజగోపాలాచారి అధ్యక్షత వహించారు. కేంద్ర మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, రాష్ట్రముఖ్యమంత్రి, ఇతర మంత్రులు న్యాయమూర్తులు, ఉన్నత ఉద్యోగులు, వ్యాపారప్రముఖులు, పురప్రెద్దలు పలువురు హాజరయినారు.

శ్రీ సి. రాజగోపాలాచారి గవర్నరు శ్రీప్రకాశకు ముదరాసురాష్ట్ర ప్రజలు తమ ప్రేమాభిమానాలను సూచిస్తూ గౌరవపురస్సరముగా యిచ్చిన వెండి పళ్లెమును కానుకగా సమర్పించి ఇలా చెప్పారు.

ప్రజలఆదరాభిమానాలు పొందిన గవర్నరు

శ్రీ శ్రీప్రకాశ గవర్నరుగా వున్నంత కాలం యీ రాష్ట్రప్రజల అభిమానాన్ని ప్రేమను చాలా మూటగొన్నారనే సంగతి అందరికీ తెలిసినదే అయనయెడల ప్రజల గౌరవాభిమానాలు దినదిన ప్రవర్ధమానం అవుతూ వచ్చాయి శ్రీప్రకాశకు వాకు 85 యేండ్లనుంచి మిత్రత్వముంది. మనకు స్వాతంత్ర్యోద్యమ కాలంలో జేలులోని అన్ని భాగాలు ఏకంగా వ్యవహరించాయి శ్రీ ప్రకాశ అప్పటినుంచి దేశానికి అమోఘసేవ చేస్తూ ఉన్నారు. గవర్నరుగా అయన యీ రాష్ట్రానికి చేసిన సేవ అపారమవాలి అట్టి వ్యక్తుల రాష్ట్రాధిపతులుగా మనకు రావడం వల ఉత్తర హిందూస్థానం వారి పట్ల దాక్షిణాత్యులలో కొందరికి కల దురభిప్రాయాలు కూడా తొలగగలవు. మన రాష్ట్రం యిప్పుడు చిన్నదైపోయింది. చిన్న రాష్ట్రంనుంచి ఒక పెద్ద రాష్ట్రానికి అయన వెళుతున్నారు అక్కడ అయన భాగ్యాతిలు ఎక్కువగా నే ఉంటవి. శ్రీ ప్రకాశ పద్దు కాలు అక్కడి భాగ్యతిలను నిర్వహించటానికి ఉపకరించగలవు. అయన ఎక్కడుండ్నా మద్రాసు పౌరులు శ్రీ ప్రకాశను గౌరవాభిమానాలతో జ్ఞాపకం ఉంచుకోగలరు."

సద్గుణ సంపన్నుడు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. రాజమన్నార్ శ్రీ ప్రకాశ సౌలభ్యం సౌశీల్యం, సౌహార్దం, సమదృష్టి, సంస్కారం మొదలైన సద్గుణాలు కలవారనీ అయన యీ రాష్ట్రంలో కాలు గేండ్లుగా చేసిన సేవ మూలాన ప్రజల ఆదరాభిమానాలను చాలా మూటగొని మనలను విడిపోవడి పోతున్నందుకు ప్రతివారు విచారపడగలరని అన్నారు.

శ్రీ యం. ఎ ముత్తయ్య చెట్టి మాట్లాడుతూ, శ్రీ ప్రకాశ దేశసేవలో గొప్ప త్యాగం చేసినవారనీ అయన మద్రాసుకు గవర్నరుగా వచ్చినపుడు ఉండిన రాజకీయ పరిస్థితి వారు సమర్థతతో ఎక్కడ చెట్టి రాష్ట్రానికి సేవ చేశారని అన్నారు

సుస్థిర ప్రభుత్వ మేర్పడ్డానికి తోడ్పడ్డారు

శ్రీ సి. సుబ్రహ్మణ్యం యిలా చెప్పారు: "మద్రాసు రాష్ట్ర రాజకీయాలలో జనుక క్లిష్టస్థితి ఏర్పడ్డప్పుడు శ్రీ ప్రకాశ గవర్నరుగా రావడం జరిగింది. అప్పుడు గవర్నరుపాలన ఏర్పడు నేమో నని భయం కూడా ఉండింది శ్రీ ప్రకాశ అపుడు తిను దూరదృష్టితో ప్రభుత్వబాధ్యతను వహించాల్సిందిగా శ్రీ రాజాజీని ఒప్పించారు. అటువంటి చారిత్రాత్మక కార్యమునకు గవర్నరే బాధ్యత వహించి సాధించారు అయ నే అపుడు ఉండకపోతే శ్రీ రాజాజీని ముఖ్యమంత్రిత్వాన్ని ఒప్పకోమని ఒప్పించగలగడం సాధ్యమై ఉండేది కాదు అదర్శవల్ల యీ రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడి అప్పటినుంచి రాష్ట్ర పాలన సక్రమంగా సాగటానికి అయన ప్రోత్సాహమిస్తూ వచ్చారు ఈ విషయంలో అయన చేసిన సేవ రాష్ట్రప్రజలు ఎన్నటికీ మరవజాలరు. శ్రీ ప్రకాశ యీ రాష్ట్రానికి చేసిన అమోఘ సేవకు ప్రజల కృతజ్ఞులు. అయన మనలనుండి బొంబాయికి వెళ్లిపోవడం మనకు విచారంకలిగించకమానదు. శ్రీ ప్రకాశకు సుఖము మనశ్శాంతి యిచ్చి యింకా అనేక ఏండ్లు దేశసేవ చేయటానికి అవసరమైన బలము ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తున్నాను."

శ్రీమతి యస్. అంబుజమ్మాళ్ హిందీలో మాట్లాడుతూ గవర్నరు శ్రీ ప్రకాశ గుణగణాలను పొగడుతూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి సహాయపడటానికి సాధ్యమైనంతవరకు అయన కృషి చేశారని అన్నారు

నారాకకు రాజాజీయే కారణం

గవర్నరు శ్రీ ప్రకాశ రాష్ట్రప్రజలు తెలిపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతను తెలుపుతూ యిలా చెప్పారు.

"రాజాజీ సంపూర్ణ ఆదరణ అభిమానం ఉండనిపక్షంలో మద్రాసు రాష్ట్రగవర్నరు పదవిని స్వీకరించటానికి వచ్చియుండేవాణ్ణికాను. ఈ రాష్ట్రంలో శ్రీ రాజాజీ అంతటి ఘనుడు ఉన్నందువల ఎటువంటి రాజకీయ క్లిష్ట సమస్యలనుగాని పరిస్థితినిగాని సులభముగా పరిష్కరించవచ్చునే ధైర్యంతో నేను యిక్కడకు వచ్చాను అప్పటి క్లిష్ట స్థితిలో ముఖ్యమంత్రిత్వాన్ని వహించటానికి శ్రీ రాజాజీ గొప్ప త్యాగబుద్ధితో ఒప్పుకొన్నారు. గవర్నరుగా నేను చేయగలిగిన కొద్ది సేవకూడా అధికారం వహించిన శ్రీ రాజాజీ, తరువాత శ్రీ కామరాజ్ యితర మంత్రులు యిచ్చిన సహకారం మూలానే సాధ్యమైంది. మద్రాసుకు నేను గవర్నరుగా వచ్చినపుడు యిక్కడి వారికి అపరిచితుడుగా ఉన్నప్పటికీ మద్రాసు రాష్ట్రానికి నూ కుటుంబానికి దాదాపు 200 యేండ్లనుంచి ఏదో విధంగా సంబంధం ఉండింది నా పూర్వీకులు మనుక ఈస్ట ఇండియా కంపెనీ కాలంలో యిక్కడికి వచ్చి సంబంధం ఏర్పరుచుకొని ఉండివారు. నా తండ్రికి దివ్యజ్ఞాన సమాజంద్వారా మతి విషయికంగా మద్రాసుతో సంబంధం ఉండింది. నేను మీకు అపరిచితునిగా వచ్చినా యీ రాష్ట్ర ప్రజల వారి ప్రేమాతిశయాలను నాపై త్వరలో చూసినారు నేను చేయగల్గిన కొద్ది సేవవల్ల మీ అందరి అభిమానాలను చూరగొన్నందుకు నాకు సంతోషం కలుగుతోంది. మద్రాసు కళలు సంగీతం నాట్యకాలు నృత్యం సంస్కృతి మొదలైన ప్రతి విషయంలో ఖ్యాతి వహించి ఉన్నది. భారతదేశం పూర్వ సంస్కృతి కళాభివృద్ధులు ఔన్నత్య, తెలుసుకోటానికి ఉత్తరదేశంవారు దక్షిణ దేశానికి రావాలి. మద్రాసులో నేను గడిపిన యీ సంవత్సరాలు నాకు చాలా ప్రయోజకరముగా ఉంటూ ఉన్నవి నాన్ని కలిగించినవి మీ అందరి ప్రేమాభిమానాలను మీరు నా పుత్రి వియోగ సమయంలో చూపి దుఃఖోపశమనం కలిగించినందుకు మీ అందరికీ కృతజ్ఞుణ్ణి.

మద్రాసు రాష్ట్రం యిప్పుడు చిన్నదైపోయింది. ఈమార్పులను రాష్ట్ర ప్రజలు శాంతియుతంగా అంగీకరించి యితర రాష్ట్రాల వారికి మార్గదర్శకులైనారు. భాష, వర్ణ విభేదాలు ప్రాంతీయ విభేదాలు ఉత్తర దక్షిణ విభేదాలన్నీ విస్మరించి దేశ సమైక్యత కొనసాగటకు మీరు ఆదర్శకులు కావాలని కోరుతున్నాను"

మేయరు శ్రీ వి. ఆర్. రాజుగారి ధన్యవాదాలు సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ గెజెట్

హైదరాబాదు, నవంబరు 25: "ఆంధ్రప్రదేశ్ గెజెట్"ను ప్రభుత్వం ప్రతి గురువారం ఇక్కడనుంచి ప్రచురిస్తుంది.

ప్రభుత్వ అవసరాలను బట్టి అసాధారణ గెజెట్‌లు వెలువడుతాయి.



బర్మా మాజీ ప్రధాని శ్రీ ను, బిరిప్పాలోని బౌద్ధక్షేత్రాలను చూడడానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి డాక్టర్ మహాశాబ్ హ్యాగరం.

భారతదేశానికి అమెరికా పంపుచేసిన గోధుమను అమెరికా ప్రతినిధి శ్రీ బార్డ్ లెట్, భారత ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్పకు అందించారు. మధ్యనున్నవారు బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్.

ఎన్నికలలో పి. ఎస్. పి వైఖరి

అవసరమైతేతప్ప పొత్తుకూడదని ఆలోచన

బెంగళూరు, నవంబరు 25. కాంగ్రెస్‌తోగానీ కమ్యూనిస్టులతోగానీ, మతతత్వపక్షాలతోగానీ వచ్చే ఎన్నికలలో సంబంధం పెట్టుకోరాదని, పార్టుబాను చేసుకోరాదని ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం ఒకతీర్మానాన్ని తయారుచేసింది. ఇది ఇక్కడ జరుగుతున్న ఈపార్టీ మహాసభలో చర్చకు వస్తుంది

అయితే అవసరమైన సందర్భాలు అవ్వి ఏర్పడ్డప్పుడుమాత్రం వివిధ ప్రతిపక్షాలతో వీరు సంబంధాలు పెట్టుకుంటారు అట్టి సందర్భాలలో అయాపక్షాలతో ఒప్పందాలు కుదుర్చుకు నేందుకు తగిన అధికారాన్ని కార్యవర్గానికి ఇస్తేబాగుండగలదని ఈతీర్మానం ఈ మహాసభను కోరుతున్నది

కాంగ్రెసు ప్రభుత్వంపై విమర్శ

ఇవ్వాళ ఈ మహాసభలో మాట్లాడుతూ ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ గంగాధరరావ్ దేవ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అవినీతిమయమైన ప్రభుత్వంగా వర్ణించారు. అసమర్థమైన ప్రభుత్వంగా వర్ణించారు. శాంతియుతమైన పద్ధతులద్వారా ఈప్రభుత్వాన్ని పడగొట్టాలన్నారు.

దేశంలో కాంగ్రెసు అధికారాన్ని పుష్టిగొని వున్నది. ఇది ప్రజాస్వామ్య జీవితానికి చెడ్డ అంటూ గూడా ఈయన ఉపన్యసించారు.

ఈయన ప్రసంగంలో కమ్యూనిస్టులను గూర్చిన విమర్శగూడా వుంది. ఈ కమ్యూనిస్టులు ఇంకారహస్య బంటులుగా పనిచేస్తున్నారు అన్నారు

దేశంలో బలమైన ప్రతిపక్షం అభివృద్ధి చెందాలని, అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ కొనగలదని గూడా శ్రీ దేవ్ ఈ సందర్భంలో విశదం చేశారు

ఈ సభకు జాల్గొనవందలమంది ప్రతినిధులు వచ్చారు విదేశాలనుండిగూడా పరిశీలకులు ప్రతినిధులు కొంతమంది వచ్చారు. పభవారు దేశం ఆచార్య నరేంద్రదేవ మరణానికి సానుభూతి తెల్పుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కమ్యూనిస్టు పార్టీనుంచి రాజీనామాలు

గుంటూరు, నవంబరు 22: కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానాలపట్ల విరసగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా విచ్చినట్టు పటణాళ్ళ సభ్యులు షేక్ హుస్సేన్, గొట్టుముక్కల పుల్లయ్య గారలు ప్రకటించారు క్రింద పేర్కొన్న 18 మంది కూడా పార్టీలో తిమపగల సంబంధం త్రెంపుకున్నారు.

శ్రీ యాతులు: కొత్తరాములు, జేవర కొండ కోటయ్య, యస్. నారాయణ, ధేనుకొండ సత్యనారాయణరాజు, కొత్తి తిరుపతయ్య, మిద్దె కామ్యాల్, కలకాయల రాఘవులు, షేక్ మస్తాన్, బత్తుల సురపయ్య, షేక్ జానకి సాహెబ్, డి. ఏసు, డి యూనస్, షేక్ సుభాన్ సాహెబ్, కందర్ల పిచ్చయ్య, మేరం వరసింహం, వాడాల ఆంధోనీ, వంకా జానర్, పెద్దేటి రాములు.

మహబూబ్‌నగరంలో గంజ్ పేట పునర్నిర్మాణం

పథకానికి రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

హైదరాబాదు, నవం 25: మహబూబ్ నగరంలోని గంజ్ ప్రాంతం చాలా ఇరుకుగా ఉన్నందువల్ల వ్యాపారస్తుల సహకారంతో పోయపల్లి ద్వారం దగ్గర కాళీ స్థలాలలో ఆ పేట వంతటినీ తిరిగి నిర్మించడానికి పురపాలక సంఘం ఒక పథకం తయారు చేసింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పథకాన్ని ఆమోదించింది. క్రొత్తగా కట్టే పేట రెండు, మూడు నెలలలో తయారవుతుంది.

కలరా, మశూచి సోకి 22 మంది మరణం

హైదరాబాదు, నవంబరు 25: ఈ నెల పదవతేదీతో అంతమైన వారంలో కర్నూలు, జబూరు తాలూకాలలో 85 మందికి కలరాతగిలి 18 మంది మరణించారు

ఆళ్ళగడ్డ, నంద్యాల తాలూకాలలో 14 మందికి మసూచికం పోక ముగ్గురు మరణించారు.

శ్రీకాకుళంజిల్లా పాలూరు తాలూకాలో ఏడుగురికి కలరాతగిలి ఆరుగురు మరణించారు.

అన్నిచోట్లా ప్రజారోగ్యశాఖ తగు చర్యలు తీసుకొంటోంది.

రాష్ట్రంలో పశుజాడ్యాలు

హైదరాబాదు నవంబరు 25: ఈ నెల 10 వ తేదీతో అంతమైన వారంలో కర్నూలుజిల్లా బుగానపల్లి, ఏలుగొండ పాలెం ప్రాంతాలలో 16 పశువులకు వ్యాధి పోకవాటిలో 18 మరణించాయి అనంతపురం జిల్లా కదిరి, కృష్ణా జిల్లా ఇందిరు, నందిగామ తాలూకాలలో కూడా పశువుల వ్యాధులు ఉన్నాయి.

ఈ తాలూకా లన్నింటిలోనూ పశు వైద్యశాఖ తగుచర్యలు తీసుకుంటోంది.

1 నవంబరు క్రితం రాజప్రముఖ్ ఉత్తరువులు

హైదరాబాదు, నవంబరు 25: ఈ నెల 1 వ తేదీ క్రితం రాజ ప్రముఖ్ జారీచేసిన ఉత్తరువులు యథాతథంగా ఆ తేదీ అనంతరం కూడా తెలంగాణా ప్రాంతానికి వర్తిస్తాయని భారత రాజ్యాంగం 229 వ నిబంధన ననుసరించి గవర్నర్ శ్రీ శ్రీ వేది ప్రకటించారు.

కూరాడలో అభివృద్ధి కార్యక్రమాలు

గ్రామస్థుల సమ్మతి

బందరు, నవంబరు 23 గుడివాడ తాలూకా కూరాడ గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ పేదవారు ఖర్చులో సగం సగం రూపంలోను, శ్రమదానం రూపంలోను యిచ్చుటకు తీర్మానించుకొని యీ పనులను చేయించి పెట్టవలసిందిగా అఖిల భారత భారతీ సేవక సమాజమువారికి గ్రామస్థుల దరఖాస్తులు పంపుకొన్నట్లు తెలిసింది. ఆ గ్రామములో మురుగు పారుదలకు మురుగు కాల్వల త్రవ్వకము భారతీ సేవక సమాజమువారు పనిచేయుటకు పూర్తి కెలవండి ప్రారంభిస్తారని స్థానిక సేవక సమాజ కన్వీనరు యస్. కృష్ణమూర్తి గారు తెలియజేస్తున్నారు. కూరాడ గ్రామమునకు పంచాయతీ లేనందున నిబంధనలప్రకారం కాత్కాలిక పంచాయితీ నొకదానిని దిగువవారితో ఏర్పాటు చేయడమైనది. కూరాడ రామచంద్రరావు(అధ్యక్షుడు) కాయల కోటీశ్వరరావు (ఉపాధ్యక్షుడు) యితర సభ్యులు శ్రీయుతులు కూరాడ హనుమంతరావు, దాసరి కాపయ్య, పేకల రంగప్రహ్మంగార్లు.

తుమ్మపాలలో తాగి తందనాలు

అనకాపల్లి, నవంబరు 24 అనకాపల్లి పోలీసులు ఇటీవల తుమ్మపాల గ్రామములో పెద్దయెత్తున దాడిచేసి కొనివారిని 86 మందిని, మరుగు అమ్మేవారిని ప్రజాపనకారంతో పట్టుకున్నారు. (స్వ. వి.)

తాడిపత్రి పురపాలక సంఘ సమావేశం

తాడిపత్రి, నవంబరు 22: పురపాలక సంఘం పేదు సమావేశమై కమీషనరు శ్రీ వి. షేక్ పరీఫ్ ప్రారుబాటూరుకు బదిలీ అయినందున 1955 60 ప్రభుత్వ ఋణపత్రాలు అమ్మడానికిగాని ఇతర రక్షా మార్పుడానికిగాని అధికారాన్ని క్రొత్త కమీషనరు శ్రీ వరప్రసాదరావుకిస్తూ తీర్మానించారు. ఈ పత్రాల విలువ రు 2 వేలు.

పట్టణ ప్రధాన కార్యాలయానికి శ్రీ జి. శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. బస్సుస్టాండుకు 140 సెంట్ల భూమిని కొనుగోలుచేయడానికి ఆమోదించారు.

మీరు ఎప్పుడు రుచి చూడని చాలా మంచికాఫీ...

పేస్ ఎఫర్‌లెస్ ప్యూర్‌కాఫీ మీకు కోరిన రుచి, అందం

బ్యాలెన్సుగా ఎన్నో కవుల ఆపేక్షకూడ విస్తుపు. ప్రతి ప్యాకెట్‌పై పేస్ పేరు చూచి మరీ కొనండి. పొదుపుకు, బ్యాలెన్సుకు అదే మీగ్యారంటీ దాని అతిదారమను చెడకుండా గాలి దొరకట్లు ½ పా. 1 పా 3 పా. 7 పా. 14 పా & 20 పౌనుల టిన్నులలో ప్యాక్ చేయబడినది.

పేరే ఒక తత్వశాస్త్రం. ఎఫర్‌లెస్ ప్యూర్ కాఫీనే కోరండి.

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

డిస్ట్రిబ్యూటర్లు: కర్నూలు రావు మరుగు కృష్ణయ్యశెట్టి & సన్ జనరల్ మర్చంట్సు. కర్నూలు ఫోన్: నెం. 46.
డిస్ట్రిబ్యూటర్లు: ఆదోని: మెసర్సు ఎం. హెచ్ సుప్తా & కంపెనీ జనరల్ మర్చంట్సు. పోస్టుబాక్సు నెం 8. ఆదోని.

Stanes
THE TASTE OF THE EAST
స్టేన్స్ విత్ లేబిల్ ప్యూర్ కాఫీ
ప్రతి యొక్కరు కొనదగు చక్కని కాఫీ

విరేచనము క్రమంగా లేనప్పుడు



లాక్సిల్ వాడండి

వాకలేట్ మాదిరి చక్కగా, రుచిగా ఉండు పేది పోషధము

బెంగాల్ కెమికల్
కలకత్తా:బొంబాయి:కాన్పూర్

మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
M/S. ఆర్. ఎల్. గాంధర్ & కో; 69, పందర్ వీధి, మద్రాసు.
ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: M/S. పత్యిబారాయణ ఫార్మసీ, కుమ్మరివీధి, విజయవాడ-1, & విజయనగరం.

(T3/166)



నవంబరు రెడ్‌క్రాస్ నెలయని జ్ఞాపక ముంచుకొని విరాళములను ధారాళముగా నివ్వండి

ద్రాక్షారామ మునిసిపాలిటీ

1920 సంవత్సరపు మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టు శెక్షన్ 78 క్రింద జారీచేయబడిన నోటీసు

ది 22-11-1956 సంవత్సరము తేదీన నెం 9 గల స్పెషల్ ఆఫీసరుగారి తీర్మానము

1920 సంవత్సరపు మునిసిపాలిటీల ఆక్టు శెక్షన్ 368 క్రింద నియమింపబడ్డ ద్రాక్షారామ మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరుగారు శెక్షన్ 368(3) ద్వారా సంక్రమించిన అధికారములను చలాయించుచూ, ద్రాక్షారామ మునిసిపాలిటీలో యీ దిగువ జాబితాలో చేర్చిన పన్నులు ది 1-11-1956 తారీఖునుండి విధించబడినవని తీర్మానించినవి యిందు మూలముగా తెలియజేయడమైనది

యీ నోటీసు ప్రచురింపబడిన తేదీలగాయతు నెలలోగా వచ్చిన అక్షేపణలు స్పెషల్ ఆఫీసరుగారిచే విచారణ చేయబడును.

అస్తి పన్ను:—

పవరణ కాబడిన జిల్లా మునిసిపాలిటీ ఆక్టు సబ్ శెక్షన్ 1, శెక్షన్ 81 అనుసరించి ద్రాక్షారామ మునిసిపల్ పరిహద్దులో నున్న యిండ్లమీద మరియు యిండ్లచే ఆక్రమింపబడిన మరియు యిండ్లను ఆనుకొని, అంటియున్న (చెరువున్న) స్థలములమీద పాలీజా అదాయముపైన యీ దిగువ రేట్ల ప్రకారము అర్ధ సంవత్సరపు పన్ను విధింపబడును. అస్తిపన్ను యీ దిగువ కనుపరచిన భాగములతోను కాటి ఎదుట కనుపరచిన రేట్లతో సు కలిగియుండును

1. సాధారణపు కమల కొరకు పన్ను	100-కి రు 4 0 0 చొప్పున	ప్రతి అర్ధ సంవత్సరపు పన్నులు అదాయం పైన
2. నీటి మరియు డ్రైనేజి పన్ను	,, ,, 1 0 0	కి% నీటికొరకు
3. స్కేవింజింగు పన్ను	,, ,, 1-0 0 ,,	,,
4. లైటింగు పన్ను	,, ,, 1-0 0 ,,	,,

మద్రాసు మునిసిపాలిటీల చటము సబ్ సెక్షన్ (1) మరియు (2) సెక్షన్ 81 ప్రకారము వ్యవహాయ పనులకు ఉపయోగింపబడు భూములకు అర్ధ సంవత్సరపు ఆస్తి పన్ను యీ దిగువ కనుపరచిన ప్రకారము విధించబడును.

సాధారణ పనులకు పన్ను —

1. సాధారణ కమల కొరకు పన్ను మీద (Capital value)	ప్రతి అర్ధ సంవత్సరపు కరీదు 100-కి 0-4-0	చొప్పున
2. నీటి మరియు డ్రైనేజి పన్ను	,, 0-2-0	,,
3. స్కేవింజింగు పన్ను	,, 0-2-0	,,

వృత్తి పన్ను:—

పవరణ కాబడిన 1920 సంవత్సరపు మునిసిపాలిటీల ఆక్టుసెక్షన్ 98 పురస్కరించుకొని ప్రతి అర్ధ సంవత్సరపు వృత్తి పన్ను, వృత్తులు, వ్యాపారములు చేయువారిమీదన్ను, కంపెనీల మీదను యీ దిగువ రేట్ల ప్రకారము విధించబడును

తరగతి	అర్ధ సంవత్సరమునకు రాబడి			అర్ధ సంవత్సరము పన్ను
I	రు 15,000 పైగారాబడి			రు 125 0 0
II	రు 12,000 ,,	రు 15 000 లోపు		రు 100-0-0
III	రు. 9,000 ,,	రు 12 000 ,,		రు 75-0-0
IV	రు. 6,000 ,,	రు 9 000 ,,		రు 50-0-0
V	రు 4 800 ,,	రు 6,000 ,,		రు 25-0-0
VI	రు 3 000 ,,	రు 4,800 ,,		రు 12-0-0
VII	రు. 1,800 ,,	రు 3,000 ,,		రు 6 0-0
VIII	రు. 1,200 ,,	రు. 1 800 ,,		రు 4 0-0
IX	రు. 600 ,,	రు 1,200 ,,		రు 2 0 0
X	రు. 300 ,,	రు 600 ,,		రు 1-0-0

వాహనములు జంతువుల పన్ను —

వాహనము లేక జంతువు వివరము	ప్రతి అర సంవత్సరం పన్ను.
1. ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన స్ప్రింగులు కల 4 చక్రములబండి	రు 10-0-0
2. ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన స్ప్రింగులు కల 2 చక్రముల బండి	రు 2 0-0
3. ప్రతి సైకిళ్ళకు లేక ట్రైసికిళ్లు	రు. 1-8-0
4. పసిపిల్ల వాని పెరంబులేటరు లేక త్రోపుడుబండి	రు 2 0-0
5. కావటిబండి యితరమగు బండి	రు. 12-0-0
6. ప్రతి ఒంటె	రు. 6-0-0
7. 12 కెత్తులకు లోపల యుండని ప్రతి చక్రము లేక కంచర గాడిద	రు. 6-0-0
8. 12 కెత్తులకు లోపల యుండు ప్రతి చక్రము లేక కంచర గాడిద	రు. 1-0-0
9. ప్రతి ఆబోతు లేక ఎద్దు	రు. 0 8 0
10. ప్రతి దున్నపోతు	రు. 0-8-0
11. ప్రతి గాడిద	రు. 0-4 0
12. ప్రతి పంది	రు. 0-4-0
13. ప్రతి మేక	రు. 0-4-0

బండ్లు:—

మద్రాసు జిల్లా మునిసిపాలిటీల సెక్షన్ 105 ననుసరించి ద్రాక్షారామ మునిసిపల్ పరిహద్దులలో నుపయోగించు లేక ఉంచుకొను బండికు 1-11-1956 నుంచి ప్రతి అర్ధ సంవత్సరమునకు రు 2-0-0 చొప్పున పన్ను విధింపబడును.

1. కుళా:-మునిసిపల్ పరిహద్దు అవలనుండి వచ్చు ప్రతి బండి లేక జంతువుకు పైనుదహరించిన రేటులో పగుసు రేటు విధించబడును.
2. ,, ప్రతి అర్ధ సంవత్సరపు బండికిగాని వాహనమునకు గాని 0-2-0 చొప్పున వెంబరింగు ఫీజు చార్జీ చేయబడును.

(Sd) రాజనాల రామానుజులు నాయుడు
స్పెషల్ ఆఫీసర్
ద్రాక్షారామ మునిసిపాలిటీ.

ద్రాక్షారామ, 22-11-56

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ కార్తిక బి॥ దశమి 1956 సం॥ నవంబరు 27 మంగళవారం సూ॥ దశమి 14-38 ఉ॥ 11-22 వర్జ్యం 19 37 ల 21-11 వ.
బహు ఏకాదశి నవంబరు 28 బుధవారం బహు ఏకాదశి 18-38 ఉ॥ 10.56 వర్జ్యం 18-56 ల 20 32 వ.

ఆంధ్రపత్రిక

ఒకరికి తుది దొరకేంతకి
కనకన సుక్రియను తన మనుమంతకి కనిన జా
హారుంకు కనిపేయుటకు
కళాయుతుడు వరదరాజ కవయుంతెల్లన్
(మహాకవికవి)

శ్రీ దుర్ముఖి సం॥ కార్తిక బి॥ దశమి
మంగళవారం

సమితి హెచ్చరిక

ఈజిప్టునుంచి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్ సేనలు తక్షణం వైదొలగాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం మరొకసారి తీర్మానించినది. సేనలను ఇంతవరకూ ఉపసంహరింపనందుకు యీ మూడు రాజ్యాల ప్రవర్తనను సమితి సర్వసభ్యసమావేశం తీవ్రంగా నిరసించినది. సేనల ఉపసంహరణ పూర్తి అయితేగాని సూయజ్ కాల్వ మరమ్మత్తు పనిని ప్రారంభించడానికి వీలుండదు. సూయజ్ కాల్వద్వారా తిరిగి నౌకలరాకపోకలు మామూలుగా జరిగేవరకు అనేక రాజ్యాలు ఇటు ఆసియాలోనూ, అటు యూరప్‌లోనూ అనేక యిబ్బందులకు లోనుకావలసి వుంటుంది. ఇప్పటికే అనేక దేశాల ఆర్థికవ్యవస్థ పశ్చిమాసియా పరిస్థితులవల్ల బాగా దెబ్బతిన్నది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశము అమోదించిన తీర్మానము ఈ రాజ్యాల అందోళనను వ్యక్తంచేస్తున్నది. సూయజ్ కాల్వ మరమ్మత్తుకు సంబంధించిన కార్యక్రమాన్ని సాగించేందుకు ఐక్యరాజ్య సమితి కార్యదర్శికి అధికారం ఇస్తూ కూడా సర్వసభ్యసమావేశం తీర్మానించినది. కాల్వ మరమ్మత్తు త్వరగా జరగడానికి ప్రస్తుతం వున్న అవరోధాలు అన్నీ తొలగాలి. ప్రధానమైన అవరోధం విదేశీసేనలు. కనుక ఈ సేనల తొలగింపు తక్షణం జరగాలని సమితి తిరిగి తిరిగి తీర్మానించవలసివస్తున్నది.

ఈజిప్టునుంచి సేనలను ఉపసంహరించడానికి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్‌లు అంగీకరించినవి. బ్రిటన్ భాంధవంగా ఒకపటాలాన్ని ఉపసంహరించినది. సమితి సేనలు క్రమంగా ప్రవేశిస్తూవుంటే ఆ ప్రాంతాల నుంచి బ్రిటిష్, ఫ్రెంచి సేనల ఉపసంహరణ జరుగుతుందని బ్రిటిష్ ప్రతినిధులు ప్రకటించారు. ఇది కేవలం కాలహరణమని, ఇతర విషయాలతో నిమిత్తంలేక బ్రిటన్, ఫ్రాన్సులు వెంటనే సేనలను ఉపసంహరించాలని సమితి తీర్మానం కోరుతున్నది. ఈ తీర్మానాన్ని అమెరికా కూడా బలపరచడం జల్ల బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్‌లకు క్లిష్టపరిస్థితులు యేర్పడి వుండవచ్చును. 'ఆధ్యప్రాచ్యం' లో జరిగిన తుఫాకీ కవాతు విషయమై అమెరికా మొదటినుంచీ తీవ్ర విధానాన్నే అనుసరిస్తున్నది. బ్రిటన్, ఫ్రాన్సుల వైఖరిమార్పుకు రష్యా హెచ్చరికకంటే అమెరికా వైఖరే ముఖ్య కారణమని చెప్పవచ్చును. సమితి సర్వసభ్య సమావేశం క్రిందటి వారాంతంలో చేసిన తీర్మానాన్ని బ్రిటన్, ఫ్రాన్సులు అమోదించకపోయినా, అమలు చేయకతప్పదు. సేనల ఉపసంహరణకు సమ్మతించిన తరువాత వెంటనే ఉపసంహరించడం గౌరవప్రదంగా వుంటుంది. బ్రిటన్, ఫ్రాన్సులలో విపరీతమయిన పెట్రోలుకొరత ఏర్పడినది. దేశ ఆర్థిక వ్యవస్థలు కూడ బీటలు వారినవి. సేనలను తక్షణం ఉపసంహరించినగాని బ్రిటన్, ఫ్రాన్సులకు అమెరికా నుంచి ఏ సహాయమూ లభించదు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ ఏర్పాటు సనుసరించి అమెరికా సప్లయి చేసిన ఆయుధాలను బ్రిటన్, ఫ్రాన్సులు ఈజిప్టులో ప్రయోగించినట్లు స్పష్టం కావడంవల్ల, పశ్చిమాసియాలో తిరిగి మామూలుపరిస్థితి ఏర్పడేటట్లు, దురాక్రమణదారులు ఆ ప్రాంతంనుంచి పూర్తిగా, తక్షణం వైదొలగేటట్లు చూడవలసిన నైతిక బాధ్యత అమెరికాకు వున్నది కనుకనే అమెరికా అసాధారణమైన పట్టుదలతో వ్యవహరించినది. బ్రిటన్, ఫ్రాన్సులు స్వీయప్రయోజనాన్ని గమనించి అయినా సమితి తీర్మానాన్ని పాటించాలి.

మంత్రివర్గంలో గోపాలరెడ్డి చేరిక

ముఖ్యమంత్రికి సమాధానము

హైదరాబాదు, నవంబరు 26: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో చేరడానికి సంసిద్ధత వెల్లడించిన శ్రీ గోపాలరెడ్డి, విన్నకోట రవి ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి వివరమైన సందేశం పంపినట్లు తెలిసింది. 29 పాయింట్లతో గాని, 30 ఉద్యోగం 11 గంటలకు గాని, శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గంలో చేరడం ప్రకారం స్వీకరిస్తారని ఆశపడుతున్నారు. శ్రీ గోపాలరెడ్డితో పాటు, మంత్రివర్గంలో చేరవలసిన మరొకరి విషయం శ్రీ గోపాలరెడ్డి చేరిక నిర్ణయంకావడం పంథానుని భాటిస్తున్నారు. ఆంధ్ర నుంచి మరొక మంత్రి కర్నూలులో, శ్రీ సంజీవరెడ్డి తెలంగాణాలో తమను బలపర్చేవారి నుండి ఒకరిని మంత్రిగా నియమించవచ్చును అని యాక్కడి అనుకొంటున్నారు.

భారత బృందం తొలి విజయం

14 గోలులతో ఆఫగన్ స్థానంపై గెలుపు

మెల్బోర్న్, నవంబరు 26: గ్రూప్ ఎ. హాకీ పోటీలో భారతదేశం ఇవాళ ఆఫగనిస్థానపై 14-0 గోలులతో చిత్తుగా ఓడించి, సెమీ ఫైనల్ పోటీలకు అర్హత సంపాదించింది. విజేత 11 గోలులు ఉత్తరార్థంలో కొట్టినవి.

కొత్త రికార్డులు

కాల్వ ప్రతిభకు ఖరీదు మేలియర్ 25 చేసు కాలిఫోర్నియాలో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు ఇతడు విసిరినదూరం 281 గజాల 2½ అంగుళాలు.

అమెరికా ప్రతినిధి టామ్ మాక్ కోనెల్ టెలిఫోన్‌లో కెనడా ఇంటర్ ఫెడరేషన్ పక్షపక్ష పథకం అందుకున్నాడు. కోకో మొత్తం 986.25 పౌండ్ల బరువు కెత్తి కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

లైట్ వెయిట్ లిఫ్టింగ్‌లో జేమ్స్ కాక్రో అనే ఆటగాడు అమెరికన్ ఓపెన్ లిఫ్టింగ్‌లో 808 14 పౌండ్లు మోసి కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

మిస్ లీలారావు

మొన్న మూడుమీటర్ల పోటీలో పాల్గొంటూ కాలు జారి పడిపోయిన భారత ప్రతినిధి మిస్ లీలారావుకు 24 గంటలు విశ్రాంతి తీసుకోవలసిందిగా వైద్యులు సూచించారు. ఇక్కడ పోటీలలో పాల్గొనడానికి తాత్కాలికంగా కృషి చేయవలసిన వస్తున్నదనుకున్నట్లు ఆమె విలేకరులకు చెప్పింది.

మెల్బోర్న్ పత్రికలన్నీ, మొన్న ఆమె చిత్రాలను, ఒక్కొక్క పుటలో మాత్రమే, ఆమె త్వరగా కోలుకొని మిగతా పోటీలలో పాల్గొనాలని ఆకాంక్షలు తెలిపాయి.

ఇవాళ జరిగిన 7 స్పెషల్స్‌లో ఐదింటి ఫలితాలు ప్రకటించారు. వీటిలో అమెరికా మూడు పతకాలు, ఆస్ట్రేలియా రెండు పతకాలు సంపాదించుకున్నాయి.

ఢిల్లీకి లామాల రాక

నెహ్రూ ప్రభృతుల స్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 26: టిబెట్ దేశాధిపతులు శ్రీయుతులు దలైలామా, పంచన్ లామాలు, 2500 బుద్ధ పరినిర్వాణ జయంతి ఉత్సవాలలో పాల్గొనేనిమిత్తం యీ నాయంత్రం యిక్కడికి చేరుకున్నారు. వీరికి ఘనమహారాజాదరాలతో స్వాగతం పలికారు.

—పాలం విమానాశ్రయంలో ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, బర్మా విదేశ వ్యవహార మంత్రి శ్రీ సు, శ్రీమతి ఇందిరా గాంధి, విదేశీ రాయబారులు కేంద్ర మంత్రులు వందలకొద్దీ బౌద్ధ విశ్వాసులు దలైలామా ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

టిబెట్ అధిపతి విమానంలో నుంచి బయటికి రాగానే "దలైలామా జిందాబాద్" అని ప్రజలు జయజయధ్వానాలు చేశారు. శ్రీ నెహ్రూ, డా॥ రాధాకృష్ణన్ ఉభయులు, లామాలకు వారి పరివారానికి బౌద్ధ ధర్మం ప్రకారం శెల్లని ఉత్తరీయాలను, పుష్పగుచ్ఛాలను బహూకరించగా వారు వివిధ దేశాలనుంచి తిరిగి యిచ్చివేశారు.

పిల్లలు పూలదండ పురిపిస్తూ స్వాగత గీతాలు గానం చేశారు. పిల్లముటలామాలు సైనిక వందనం స్వీకరించారు.

డా॥ రాధాకృష్ణన్ యీ సందర్భంగా ప్రసంగిస్తూ మైత్రికి యిప్పటివరకు పురాణ పురుషులుగా భావిస్తూ వచ్చిన శ్రీ దలైలామా యిప్పుడు ప్రజల మధ్య కు వచ్చారని చెప్పారు.

వీరి రాక ఘనతగా భారత, టిబెట్ దేశాల సంబంధ బాంధవ్యాలు పటిష్టం కావలసిన ఆశిస్తున్నామని తమ్మారు ఉపరాష్ట్రపతి.

తమకు జరిగిన యీ సత్కారానికి శ్రీ దలైలామా కృతజ్ఞత తెలియజేశారు.

తర్వాత వీరు తమ విడిదికి ఏర్పాటైన హైదరాబాదు భవనానికి తరలి పోయారు.

పంచన్ లామా రాక

పిమ్మట సరిగ్గా ఆరు గంటకు పంచన్ లామా, పరివారం వచ్చారు. వీరికి లోక్ సభ సభాపతి శ్రీ మావళంకర్, ఉపరాష్ట్రపతి అనంతశయనం అయ్యంగార్ స్వాగతం చెప్పారు.

అయన పిక్కింగు మహారాజు తమ కారులు, కోడలతో పాటు యిక్కడికి వచ్చినప్పుడు వీరి గౌరవార్థం 15 పాట్లు తుపాకులను పేల్చారు.

శ్రీ దలైలామా టిబెట్ ప్రజలకు శాంతి పరిమాడా.

అంతర్జాతీయ న్యాయసంఘం

ఆసియా ఆఫ్రికాదేశాలకు స్థానాలివ్వాలని విజ్ఞప్తి

సమితి కార్యాలయం, నవంబరు 26: అంతర్జాతీయ న్యాయసంఘానికి అభ్యర్థులుగా కేటాయించనున్న అయిదుస్థానాలలో మూడింటిని ఆసియా ఆఫ్రికా దేశాలకు ప్రత్యేకించాలని, సమితి న్యాయ వ్యవహారాల సంఘంలో భారతదేశం కోరింది.

పోలండులో విప్లవ యువజన సంఘం

వార్సా, నవంబరు 26: పోలండులో విప్లవ యువజన సంఘం స్థాపించబడినట్లు పోలిష్ కార్యాలయం పత్రికా తెలియజేస్తున్నది.

24 గంటల పాటు సమె విరమణ

బుడాపెస్టు, నవంబరు 26: బుడాపెస్టు కార్మికులు 24 గంటల పాటు మాత్రం పనిలో చేరకూడదని నేడు అమోదించారు. తమ కోర్కెలు తీరకపోతే తిరిగి తమ పని ప్రారంభిస్తామని చెప్పారు.

అమెరికా రేవు పనివారి సమె విరమణ

న్యూయార్క్, నవంబరు 26: అమెరికా రేవు పనివారు తమ్మెను ఉపసంహరించారు. ప్రభుత్వం న్యాయస్థానం నుండి నిలుపుదల ఉత్తర్వు తెచ్చినందువల్ల ఇది జరిగింది.

ఆంధ్రరాష్ట్రం నిర్వివాద భాషాప్రాంతం

చిత్తూరుజిల్లా పూర్తిగా తెలుగుగడ్డ

(శ్రీ పసలగోపాలరెడ్డి)

నిర్వివాద ప్రాంతంగా ఏర్పడిన నవ్యాంధ్రరాష్ట్ర నిర్మాణంలో చిత్తూరుజిల్లా పూర్తిగా విలీనమయి వున్నది. 1911 సంవత్సరంలో ఉత్తరార్కాడు—కడప జిల్లాలనుంచి విడదీయబడిన తాలూకాలతో పరిపాలనా సౌలభ్యానికిగాను చిత్తూరుజిల్లా తెలుగు తమముతో దూరాంధ్రపు బడియున్నది. అధికముగా చిత్తూరుజిల్లా నిర్మాణమైనప్పటికిని, తదితర వ్యవహారాల సందర్భంలో కాని తమిళ ప్రజలు ఏవిధమైన ఆక్షేపణంకాని చేసియుండలేదు. ఇటీవల కొందరు రాష్ట్రీయులు, అవకాశవాదులు అయిన తమిళవాదులు మాత్రం కజగేశ్వాది రూపాలతో ఆందోళనను లేవదీసి యున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో చిత్తూరుజిల్లా విలీనం కావడం జరిగితే, చిత్తూరు జిల్లా వివాదప్రాంతం కనుక తమిళ రాష్ట్రంలో చేరాలని వాదించడం ప్రారంభించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో, ఆంధ్రరాష్ట్ర నిర్మాణ మహోద్యమపర సందర్భాలలో జరిగిన దర్పణ, వ్యవహార నిర్ణయాలు మన్నన వారిని తమని సమీక్షచేసి చూచినట్లయితే చిత్తూరు జిల్లాలోని ఘోభాగాలను పరిశీలిస్తే తమిళ రాష్ట్రంలో చేర్పబడలేకంటూవున్న తమిళులు వారికి ఎటి ఆధారముకాని లేదని విస్పష్టగ తెల్పవలసి యున్నది. ఇట్టి సందర్భంలో ఆంధ్ర—మదరాసు రాష్ట్రాల పరిపాలకుల సమ్మతులను పరస్పర సహకార్థాలతో పరిష్కరించుకోవడానికిగాను గత 1955 వ సం॥ నవంబరు నెల మొదటివారంలో మదరాసు—ఆంధ్ర ప్రభుత్వాలు చర్చలు జరిపినవి. ఆ చర్చలలో మదరాసు ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వంతో "మూడాంటికి నీ ఏమి తెల్పాలి? మీ ఇంటికి నీ ఏమి ఇవ్వాలి?" అని కోరణితో మాట్లాడుతూ చర్చ నీయాంశాలలో పోలూరు తాలూకాను మినహాయించి పరిహరించ తగినదాలు పరిష్కారం కావాలి అని చెప్పడంతో ఆదర్శలు అప్పట్లో విఫలం అయినవి.

ఆ నాటి నుండి ఈ నాటి వరకూ తమిళ వాదులు మాత్రంగా అందోళనలు, పరిషత్తులు అంటూ జరపడం అవాడు రాజకీయ కక్షలు మాత్రమేగాక, ఈనాడు మదరాసు అర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి కామరాజ్ సి. సుబ్బరాయన్ వంటి నాయకులు తమిళ పెద్దలు ఆలోచనలు చెప్పి, ప్రకటనలు చేసి మద్దతు ఇస్తూ వుండడం ఆశ్చర్యముగానే యున్నది. కాబట్టి వరకూ నిర్వివాద ప్రాంతం అంటూ వచ్చిన నీలంజిల్లాలోని పలోనూరు తాలూకాను వివాద ప్రాంతంగా తమిళులు (మదరాసు ప్రభుత్వం) అంగీకరించిన కారణాన కలిగిన్నట్టుల వివాద పరిష్కారానికి కేంద్రప్రభుత్వ న్యాయాలు వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్. వి. పటాస్కర్‌ను ముఖ్యకర్తగా నియమించడం జరిగింది. ఆ సంప్రదింపులకు మదరాసు-ఆంధ్ర ప్రభుత్వాలు అంగీకరించి యున్నవి. ఈ మధ్యవర్తి నియామకాన్ని ఈనాడు తమిళ వాదులు మాత్రమేగాక, తమిళ జాతీయపత్రికలు కూడ తమ విజయ చిహ్నంగా వర్ణించి చెబుతూ ఉండటం ఇబ్బందులు వున్నవి. ఇందువల్ల విజయుడు కావాల్సిన సమస్యను మిత్రుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించాలి.

ఈనాడు తమిళవాదులు కల్పించి పెట్టిన సిద్ధాంతంతో మాట్లాడుతూ వున్న వివాదాస్పద తెలుగు ప్రాంతాల భౌగోళిక వ్యాప్తిని సూచించిన విషయంలో మదరాసు ఆంధ్ర ప్రభుత్వాలకు మధ్యస్థ కర్తగా వస్తూవున్న ఢిల్లీ న్యాయవ్యవహారాల మంత్రిగారికి మదరాసు ప్రభుత్వం మాట పెట్టకోవలసి వున్నది. చిత్తూరుజిల్లా జనాభా లెక్కలు వివిధముగా తారుమారుగా తయారుచేయబడి వున్నవి అనటం ఆంధ్రప్రజల ప్రభుత్వాధి పతులు ముందుగా గుర్తించి సమాలోచనలకు పూనుకోవడమే విధి మందడమూ. తేయాలని విన్నవిస్తున్నాము. 1955వ సంవత్సరంలో మదరాసు-ఆంధ్ర పరిహారద్దుల వివాద పరిష్కారానికిగాను జనాభా లెక్కల స్పెషల్ సూపరింటెండెంటు తిరుత్తణి తాలూకాలో గ్రామాలవారీగా తయారు చేసిన భాషావారాల లెక్కలు ఆధారపడ్డవి. ఇవి సత్యమైనవి అయినవి అనడానికి ఆధారాలు లేవు. అవి అసంతృప్తికరంగా, పాత లెక్కలకంటే భిన్నంగా లోప భూయిష్టంగా ఉన్నవి. 1951 వ సంవత్సరం జరిగిన సెన్సస్ వివరాలు చిత్తూరుజిల్లాకు సంబంధించి సంతృప్తిపరుచు 19వ పుస్తకంగా ఇండియా ప్రభుత్వం వారి చే ప్రకటింపబడి యున్నది. ఆ పుస్తకంలో తిరుత్తణి తాలూకాకు చెందిన భాషలవారీ జనాభా వివరాలు మాత్రం ప్రకటించి యున్నారు. ఆ లెక్కల ప్రకారం తిరుత్తణి తాలూకాలోని మొత్తం జన సంఖ్య 2 82 941 మంది వున్నారు. అందులో 1,22,798 మంది తమిళులు, 1,02,585 మంది తెలుగువారు, 7,914 మంది ఇతర భాషలవారు వున్నట్లు పేర్కొనబడియున్నది. ఆ లెక్కలప్రకారం చూచినట్లయితే 52 శాతానికి తిరుత్తణి తాలూకాలో తమిళులు వున్నట్లు ఏర్పడుతూ ఉన్నది. కాని ఉదయప్రభుత్వాల సంప్రదింపులకని 1955 వ సంవత్సరంలో ప్రత్యేకంగా తయారింపజేసిన జనాభా నివేదికలో తిరుత్తణి తాలూకాలో మూడింటి 60 మంది తమిళులువున్నట్లు 1,409,61 మందిని అరవవారి కిందా పెట్టబడియున్నది. ఇండియా ప్రభుత్వపువారి 1951 వ సంవత్సరపు సెన్సస్ రిపోర్టు ప్రకారం తిరుత్తణి తాలూకాలో 1,02,585 మంది తెలుగువారు వుండగాను తయారుచేసిన 1955 వ సంవత్సరపు సెన్సస్ ప్రత్యేక రిపోర్టులో 87 464 మంది మాత్రమే తెలుగువారు వున్నట్లు చూపబడియున్నది. దీనిబట్టి తెలుగువారి సంఖ్య 1951 సెన్సస్ రిపోర్టులో తమిళ జనసంఖ్య కంటే 15 శాతమే అధికముగానుండగా 1955 వ సం॥ సంప్రదింపుల సెన్సస్ రిపోర్టులో మాత్రం 20 మంది హెచ్చుగావున్నట్లు చూపబడియున్నది. ఈ రెండు సెన్సస్ రిపోర్టులు 1951 వ సంవత్సరం జనాభా సేకరణాన్ని అనుసరించి ప్రచురింపబడినవి అనుటకు అవకాశం కలదు. కాని ఇంత అన్యాయం—అసంబద్ధం అయిన రీతిగా ఎట్లు వచ్చినదో అర్థంకావటానికి తావు లేదు. ఇదిమీద గానీ 1961 వ సంవత్సరపు జనాభా లెక్కలకన్నా 1951 వ సంవత్సరపు జనాభా లెక్కలకన్నా ముందు తమిళజనాభాను అధికంగా చూపి తెలుగువారిని తగ్గించి చూపుటకు పద్ధతులు ప్రత్యక్షమాత్మకాలలో కనబడుతున్నవి. ఈ ఎనుకడుగు పద్ధతులు ప్రకృతి శాస్త్రయాశాస్త్ర సిద్ధాంతాలకు దూరాలదిశగా ఉన్నవి.

ఇందుకు దృష్టాంతంగా తిరుత్తణి తాలూకా గ్రామాలు ఒక్కొక్క జనాభా లెక్కలలోని అప్రధానాంశాలు, ఆన్యాయాలను తరిమివి చూపుచున్నాము.

గ్రామము	1931 జనాభా	తెలుగులు శాతం	1951 జనాభా అనుసరించి 1955 లో ప్రత్యేకంగా తయారు చేసిన లెక్కల మేరకు జనాభా.	తెలుగులు శాతం
1. కాశాపురం—	815	48%	1197	31.8%
తెలుగులు	391		తెలుగులు 380	
తమిళులు	424		తమిళులు 812	
			ఇతరులు 5	
2. నేలంపేరి—	1241	47%	1682	36.1%
తెలుగులు	588		తెలుగులు 589	
తమిళులు	658		తమిళులు 1043	
3. చిత్వాడ—	1345	55%	1705	48 6%
తెలుగులు	740		తెలుగులు 748	
తమిళులు	658		తమిళులు 951	
4. కొరత్తూరు—	1945	55%	2518	48 %
తెలుగులు	1070		తెలుగులు 1211	
తమిళులు	875		తమిళులు 1208	
			ఇతరులు 99	
5. పెద్దూరి—	1441	24%	2006	17 2%
తెలుగులు	341		తెలుగులు 346	
తమిళులు	1080		తమిళులు 1660.	
6. కళ్ళంజనాపురం	824	34%	384	28 4%
తెలుగులు	110		తెలుగులు 112	
తమిళులు	314		తమిళులు 282.	
7. చిన్న అగ్రహారం పేరి	58	52%	71	42.8%
తెలుగులు	30		తెలుగులు 30	
తమిళులు	28		తమిళులు 41.	
8. కన్నికాంభాపురం	248	52%	384	36 5%
తెలుగులు	158		తెలుగులు 123	
తమిళులు	95		తమిళులు 212.	
9 పున్నత్తూరు	384	42%	425	28 7%
తెలుగులు	162		తెలుగులు 122	
తమిళులు	222		తమిళులు 299	
10. త్యాగాపురం—	181	55%	251	41 4%
తెలుగులు	100		తెలుగులు 104	
తమిళులు	81		తమిళులు 188	
11. పెద్దకలకాటూరు—	715	33%	1130	17.7%
తెలుగులు	286		తెలుగులు 198	
తమిళులు	479		తమిళులు 922	
12. కరాంబాకం—	878	10%	728	1.8%
తెలుగులు	87		తెలుగులు 13	
తమిళులు	786		తమిళులు 715	

ఇటీవల ప్రచురితమైన ఆధారపడిన జనాభా నివేదికలోని ఆధారపడిన రాయబారాలు, ముఖ్యతర్కాలు, పంప్రదింపులు జరపుటవల్ల చిత్తూరుజిల్లాలోని పరిహారద్దు ప్రజలకు ముఖ్యముగా తిరుత్తణి తాలూకా తెలుగువారికి తీరని అపకారం, అన్యాయము జరుగునటుల గోచరిస్తూవుంది. ఈ వ్యవహారాన్ని మంత్రులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్గంవారు ముఖ్యముగ కార్యాధికులు తీసుకొని తమకాలుకు కృషి చేసి చిత్తూరుమండల దక్షిణ ఆంధ్ర పరిహద్దు భూభాగాల రక్షణముపకు తోడ్పడి కలిగినవారని విన్నవిస్తున్నాము.

పూర్వాపర సందర్భాలను విచారించి మనవి చేస్తున్నాము.

సంపాదకీయ లేఖలు :

డెంకనికోట లక్క ఫ్యాక్టరీ మధుర జిల్లాకు తరలింపు?

ఆర్యా! హోసూరు తాలూకాలో డెంకనికోట ఒక ప్రధాన గ్రామము. ఇది పక్క తాలూకాకు ముఖ్య గ్రామము. ఈ గ్రామమునకు దక్షిణమునుండి ప్రారంభించి తాలూకా పరిహద్దువరకు అంతయు అటవీ ప్రదేశమే. ఈ అడవులలో ప్రకృతిసిద్ధ గంధపు చెట్టులు, వెదురు మొదలగు మిశ్రమ ఉపయుక్తములైన వెక్కు రకములను వృక్షతతి గలదు. ఈ వృక్షములనుండి లభ్యమగు కలపను కూలిగా వుపయోగించిన బొమ్మలు, పెట్టెలు, పటములు చట్రములు, రూలుకర్రలు, దువ్వెనలు, మొదలగు వెక్కు రకములగు వస్తువులు చేయవచ్చును. కుటీర పరిశ్రమలేర్పరచి ఈవిధములగు వస్తువులను తయారు చేయుటకు ప్రభుత్వము ప్రోత్సహించిన ఎంతో మంది నిరుద్యోగులకు జీవనోపాధిని కలిగించుకొందురు. కాని ఈవిషయమును అధికారులు పరిశీలించినట్లుగ పడదు.

డెంకనికోట అడవులలో లభించు ముడిసరుకులలో లక్క చాలా ప్రధానమైనది. అటవీశాఖ ఒక్క చిన్న లక్క ఫ్యాక్టరీనుస్థాపించి జరిపించు చున్నారు. వెక్కు విధములగు వస్తువులను తయారించి అమ్ముచున్నారు. ఇదట లభించు లక్క చాలక తమిళనాడు ప్రభుత్వము తిరుప్పత్తూరు మైసూరు ప్రభుత్వము తిరుప్పత్తూరు మధ్యగల కొండలలో లక్క పురుగులను పెంచి తద్వారా వారి ఆదాయమును అభివృద్ధి చేసుకోగలరు. కాని ఈ పున్న ఒక్కలక్క ఫ్యాక్టరీ మూసుకుపోకుండా ఇదటనుండి పెట్టుబడులకు మార్చి వేయుటకు తెలియుచున్నది.

ప్రస్తుతము డెంకనికోటలోనుండు లక్క ఫ్యాక్టరీని మధురజిల్లాలోనుండు "కంబం" అనుచోటకు తరలించుచున్నట్లు ఇది నిజమైతే హోసూరు ప్రజలకు ఎంతో విరుద్ధాభావము అసంతృప్తి గలుగుట సంభవిస్తుంది. ప్రజాశాసకులు అమలుపరచి, కుటీరపరిశ్రమలను వృద్ధిచేసి ప్రజలకు ఈ సమయమునందు ఈ పున్న ఒక్కలక్క ఫ్యాక్టరీని ఎందులకు ఇదటనుండి తరలించి వేయాలో బోధపడదు.

హోసూరు కా. కా.

చౌకదుకాణాలవ్యవహారం

ఆర్యా, ఆంధ్రలో ఆహారధాన్యాల ధరలు కొండెక్కుట పెరిగిపోతున్నవి. చౌకదుకాణాలు కొనసాగుట ప్రారంభించవలసినదిగా గత ఏప్రిల్ నుంచి అన్ని రాజకీయపక్షాలు ఆందోళన చేశాయి. ఫలితంగా గత అక్టోబరు నెలలో ప్రభుత్వం ఈ జిల్లాలో అక్కడక్కడ ఒకటో, రెండు దుకాణాలను మాత్రం ప్రారంభించింది. లక్ష జనాభాగల ఏలూరుపట్టణంలో రెండే రెండు దుకాణాలను ప్రారంభించింది. మనిషికి మూడు శేర్లు చొ. శేరు రు 0.7-6 వ విక్రయిస్తున్నారుకి అన్నైనా ముక్కోయి, కాగితపు పట్టలతో దుర్వాసన కొడుతున్నవి. పోనీ అన్నైనా అడిగినన్ని ఇస్తారేమోనని పరీక్షకా, ఏబాటులాంటి పట్టణంలో కనీసం పార్టుకు ఒక దుకాణం అయినా ప్రారంభించాలని, మంచి బియ్యం ఇప్పించాలని జిల్లాకలెక్టరుపట్టకు చాలు బాధం తెల్పాము. కలెక్టరుగారు అన్ని విషయాలు శ్రద్ధగా వినిపించారు ప్రస్తుతం ఇచ్చేబియ్యం కంటే ఇంకా నాణ్యమైన బియ్యం హైదరాబాదులో ఉన్నట్లు, పనుకు ప్రస్తుతం లారీల సమస్య లేని పదతిపై సప్లయి చేసే జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ వారు చెప్పారు. భారం లేదు పరీక్షకా బస్తాకు 0.8-0 వస్తుందు కూడా వస్తున్నందున, మంచి బియ్యం కూడా కేంద్ర ప్రభుత్వం నిలవలో లేనందున ఇకముందు ఊరి వ్యాపారం కూడా చేయుమని, పున్న దుకాణాలు ఎత్తివేయవలసి వుంటుందనికూడ వచ్చి కూడా ఫెడరేషన్ అధికారులు చెప్పారు. కలెక్టరు కూడా తమకెలాసైన సహాయం వెంటనే చేస్తానని, ప్రభుత్వానికి కూడా వ్రాస్తానని చెప్పారు.

ఇది బాగుండుగా త్రోత్తిధాన్యం ధరకూడా రోజురోజుకు పెరిగిపోతూంది. యుద్ధకాలంలో కూడా మాడని ధరలు సనంబరుమాసంలో మేమాస్తున్నాం. త్రోత్త బంగారిధాన్యం బస్తా రు 22 త్రోత్త అక్టోబరు రు 23, పాతిక రు 29 30 వరకు విక్రయిస్తున్నారు. కారణం విచారించగా రిజర్వు బ్యాంకువారు యిటీవల ధాన్యం బియ్యం నిలవలమీద మళ్లీ అప్పులివ్వడమే కారణమని తెలియచేస్తున్నారు. దీంతో పెద్దపెద్ద కూపాన్యములు, వర్తకులు విపరీతంగ పోటీలు పడ్డారు. దీనికితోడు అతివృష్టి, అనావృష్టి, వరద ప్రమాదాలవలన పంట కూడా నష్టమైంది. కాగా, వేద, మధ్యతరగతి రైతులే ధాన్యంలోను కొన్ని నిలవలేక దుస్థితిలో పడ్డారు ఇప్పుడే యిలాగ వుంటే ఇంకముందెట్లాగో అని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కనుక ఈ విపరీత పరిస్థితి చెయిజారి పోకముందే ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోవాలి. అందుకు ప్రభుత్వధాన్యంకలు ధాన్యం, బియ్యం నిలవలపై అప్పులిచ్చే పద్ధతి తక్షణం రద్దు చేయాలి అవసరమైతే ప్రభుత్వమే తన ఏజంటర్ద్వారా ధాన్యాన్ని కొని నిలవచేయాలి ధాన్యాన్ని అవసరం వచ్చినప్పుడు భారీ దుకాణాలద్వారా అమ్మాలి. జిల్లా అవసరాలకు కావలసిన ధాన్యాన్ని నిలవయుంచిన మీద టనే ఎగుమతులకు అనుమతించాలి.

ఎలూరు: మూడే వెంకటనారాయణ, కార్యదర్శి జిల్లాకాంగ్రెసు. తెనాలి టి. రామచార్యులు.

చేనేత పారిశ్రామికుల సమస్యలు

ఆర్యా, పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ తమకాల 18 వ ఢిల్లీలో జరిగిన ఎగుమతుల పలహారంపం పరూపేళంలో మాట్లాడుతూ "సహకార సంఘాలలో చేరవలసినదు చేనేతవారి పట్ల తా పెంతిమాత్రం శ్రద్ధ చూపనివి దర్శిస్తూనూటంగా" తెలిపిచ్చినట్లు దినపత్రికలలో చెలువడింది.

సహకార విధానం మనదేశంలో అమలులోకి రాకపూర్వమంచీ మూడు పీపర్సు చేనేత పరిశ్రమలో ప్రధాన పాత్రవహించి పరిశ్రమ అభివృద్ధికై పాటుపడుతూ వచ్చారు. ప్రభుత్వం పెన్సు నిధులుంచి చేనేత సహకార సంఘాలకు అనేక సౌకర్యములు కలిగించినా నేటికి 30 మగ్గాలు మాత్రమే పనిచేస్తున్నవి. మిగతా 80 మగ్గాలలో రెండు భాగం మూడు పీపర్లవద్దనే పనిచేస్తున్నవన్న విషయం లోకవిదితమే. పై అంశాలను పరిశీలించితే పారిశ్రామికులను సహకార విధానము ఆకర్షించడంలేదని తెలుస్తుంది. మూడు పీపర్సువద్ద పనిచేసే పారిశ్రామికులకే పనిపాయలు ఎక్కువని విదితమవుతుంది. చేన

బుద్ధబోధల అనుష్ఠానం

సత్యాన్వేషకులకు నూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవం 25: "బౌద్ధధర్మంలోని సత్యాన్వేషణనీ అసత్యాన్నీ నిత్య జీవితంలో అనుసరించటం ద్వారా విస్పష్టపరచే అవకాశం ఉన్నది. శాంతియుతంగా అన్నిటికంటె బాగు వచ్చిన అంశం యిదొక్కటే" అని బర్మా నివాసకవి ప్రధాని శ్రీ నూ, బర్మా రాష్ట్ర సమితి విద్యా, సైజ్ఞానిక సంస్థ సమావేశంలో చెప్పారు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ లోక్ సభ సభాపతి శ్రీ మావలంకర్ అనంతశయనం అయ్యంగార్ ప్రభృతులు యీ సమావేశానికి హాజరయినారు.

"బౌద్ధం అంటే ఏమిటి?" అనే అంశంపై ప్రసంగిస్తూ శ్రీ నూ యింకా యీవిధంగా చెప్పారు.

"పరిణయిత దృక్పథాన్ని అలవరచుకోవటం చాలా ముఖ్యం. దీన్నే సమ్యగ్దర్శనం అని కూడా అనవచ్చును. ఇది కేవలం బుద్ధి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో పూజించటంవల్ల సిద్ధించేది కాదు. బుద్ధి నిర్దేశితమైన సంధానము, చ, తప్పక అనుసరించినప్పుడే యీవిశిష్ట దృక్పథం సాధ్యంఅవుతుంది.

"ఫలితాన్ని త్రికరణ శుద్ధిగా కాంక్షించే వారికి యీమార్గాన పరణం ఎంతమాత్రం కష్టం కాదు. మేధావులకైతే కూడా దీనికి అవసరంలేదు. పైగా మేధావులు యీ ధర్మాలను శుద్ధంగా ఆచరించలేరని నా అభిప్రాయం. తమ బుద్ధి ప్రాధిబలం మూలంగా స్వంత సిద్ధాంతాలతో ఒక్కొక్కప్పుడు వీరు తప్పు టడుగులు వేయటం కూడా తటస్థిస్తుంది. కాబట్టి నిలకడలేని యీ దృక్పథం అలవడటానికి బాహ్యమైన సామాన్య మానవులకంటె యీలాంటి బుద్ధిమంతులకు దీర్ఘకాలం పట్టే అవకాశం ఉన్నది.

"తత్ఫలితాన్ని త్రికరణ శుద్ధిగా కాంక్షించే వారికి యీమార్గాన పరణం ఎంతమాత్రం కష్టం కాదు. మేధావులకైతే దీనికి అవసరంలేదు. పైగా మేధావులు యీ ధర్మాలను శుద్ధంగా ఆచరించలేరని నా అభిప్రాయం. తమ బుద్ధి ప్రాధిబలం మూలంగా స్వంత సిద్ధాంతాలతో ఒక్కొక్కప్పుడు వీరు తప్పు టడుగులు వేయటం కూడా తటస్థిస్తుంది. కాబట్టి నిలకడలేని యీ దృక్పథం అలవడటానికి బాహ్యమైన సామాన్య మానవులకంటె యీలాంటి బుద్ధిమంతులకు దీర్ఘకాలం పట్టే అవకాశం ఉన్నది.

"ఈ సూత్రాలను ఆత్మశుద్ధితో పరిక్రమంగా అనుసరించటంతో పాటు అహమహమికతో కృషి చేయటం అవసరం.

"మనస్సును తన లక్ష్యంపై నుల్లీంచి యీ అభ్యాసాన్ని నిరంతరంగా జాగరితం చేసి నప్పుడే మానవుడు విముక్తుడు కాగలడు.

"మనస్సును మగ్నం చేసేందుకు వివిధ లక్ష్యాలు ఉన్నాయి. ప్రతివ్యక్తి తన కు నచ్చిన అశయాన్ని గ్రహించి సాధన చేయాలి."

పిమ్మట ఉనూ, బర్మా ప్రభుత్వం తరఫున ఒక ముద్ర విగ్రహాన్ని, పార్టీలో ఉన్న త్రిపిటకాలను బహూకరించారు.

ఈ సమావేశానికి రామ్రపతి అధ్యక్షత వహించారు. ఒక్క సమ్మారక రచన మాత్రమే మానవ జీవితంలో పరిణామం తీసుకురాగలదనీ, బుద్ధుని ఉపదేశాలను శ్రీ నూ పరళమైన ధోరణిలో స్పష్టంగా వివరీకరించారని - డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

శ్రీ నూ, బౌద్ధాన్ని తు. చ. తప్పక అనుసరిస్తున్న కర్మయోగి అని డాక్టర్ రాధాకృష్ణన్ అభివర్ణించారు.

ఇటీవల బౌద్ధమతాన్ని స్వీకరించిన శ్రీ అంబేద్కర్ గూడా యీ సమావేశంలో ప్రసంగించారు.

చెరుకు రైతులకు అన్యాయం

తుంపాల ప్రాంత ఉత్పత్తిదారుల వినతి

తుంపాల, నవంబరు 21: ఈప్రాంతంలోని చెరుకు ఉత్పత్తిదారులు యీనెల 16 వ శ్రీ కె. గోవిందరావు అధ్యక్షతన సమావేశమై చెరుకు పరఫరామె క్రమబద్ధం చేయడానికి వెంకటకుబ్బారెడ్డి సంఘం సమర్పించిన నివేదికను ప్రభుత్వం ఆమోదించి తగు విధంగా శాసనం మార్పుచేయాలని కోరుతూ తీర్మానించారు. అయితే ఫ్యాక్టరీలకు చెరకు కేటాయింపు విషయంలో పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రవాణారు అభివృద్ధి చేయాలని, పంపుపెట్లు పరఫరా చేయాలని, చెరుకుకోతి విషయంలో ఇబ్బందులు నివారించేందుకు ఉత్పత్తిదారుల, ఫ్యాక్టరీల ప్రభుత్వ ప్రతినిధులతో ఒక సంఘాన్ని ఏర్పరచి వెంకు కోతకు అనుమతులిచ్చే విషయం ఆ సంఘం ఆజ్ఞాయిక్షీ చేపట్టు మాడాలని కోరారు.

సమావేశంలో శ్రీయుతులు వెంటకోట వెంకటరమణ, కె గోవిందరావు, ప్రసంగిస్తూ చెరుకు రైతుల అవస్థలు తెలియజేశారు.

కొల్లేరుపాయలంకలలో సారాబట్టీలు

తాడేపల్లిగూడెం, నవం బరు 25: గణపవరం పోలీసుస్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ టి. అప్పారావు, హెడ్ కానిస్టేబుల్ శ్రీ కె. గోపాలసింగ్, వారి సిబ్బందితో కలిసి నిన్న ఉదయం కొల్లేరు పాయలంకలలో పారాకాస్తున్న 4 బట్టీలు, 280 గాలన్ల ఊట, రెండు బిందెల సారా స్వాధీనపరచుకుని 6 గురిని అరెస్టుచేశారు. (స్వ. వి.)

ఉద్యోగి నియామకాలు

హైదరాబాదు, నవంబరు 24 చిత్తూరుజిల్లా తాత్కాలిక పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం ఎల్ థామస్, హైదరాబాదు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గానూ, నగరపోలీసు డిప్యూటీ కమిషనర్ గానూ పెరవు మీద ఉన్న శ్రీ టి. వి. రాజేశ్వర్ స్థానంలో తాత్కాలికంగా నియమితులయ్యారు

హైదరాబాదు రహస్య పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి. గోపాలరెడ్డి చిత్తూరుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా తాత్కాలికంగా నియమితులయ్యారు.

హైదరాబాదుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. ఆర్. మూర్తి హోంశాఖ పెరవుమీద ఉన్న శ్రీ వి. భాదర్ అలీఖాన్ స్థానంలో నగర పోలీసు డిప్యూటీ కమిషనర్ గా నియమితులయ్యారు.

నల్లగొండజిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న శ్రీ అబుస్ సలాంఖాన్ హైదరాబాదు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (శ్రీ మూర్తి హోంశాఖలో) నియమితులయ్యారు.

విజయవాడ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వి. శ్రీనివాసులు కాయడు నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (శ్రీ అబుస్ సలాం స్థానంలో) తాత్కాలికంగా నియమితులయ్యారు.

కర్నూలుజిల్లా తాత్కాలిక సూపరింటెండెంట్ (పట్టణ) శ్రీ వి. వెంకటేశ్వరరావు హైదరాబాదు పోలీసు ప్రధాన కార్యాలయ డిప్యూటీ కమిషనర్ గా తాత్కాలికంగా నియమితులయ్యారు.

అంబరపేట అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. టి. వరరావు, కర్నూలుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (పట్టణ) తాత్కాలికంగా నియమితులయ్యారు

హైదరాబాదు రహస్య పోలీసు అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. జి కృష్ణమూర్తాచార్యులు శ్రీ సర్ఫదర్ హుసేన్ స్థానంలో అదిలాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా తాత్కాలికంగా నియమితులయ్యారు.

అదిలాబాదు తాత్కాలిక జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సర్ఫదర్ హుసేన్ మెదక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా (శ్రీ ప్రహలాద్ సింగ్ స్థానంలో) తాత్కాలికంగా నియమితులయ్యారు.

శ్రీ ప్రహలాద్ సింగ్ పోలీసు డిప్యూటీ ఇన్ స్పెక్టరు జనరల్ గా ఉద్యోగాభివృద్ధి పొందారు.

ఆదిమానవుని రాతిపనిముట్లు

ఉత్తర తాయ్‌లాండులో దొరికాయి

బాంకాక్, నవంబరు 25: మానవుడు తయారు చేసిన తొలి రాతిపనిముట్లను అమెరికా పురాతత్వశాస్త్రజ్ఞుడు శ్రీ కార్ల్ హెడర్ ఉత్తర తాయ్‌లాండు కనుగొన్నట్లు వెల్లడి అయింది.

ఇవి 5 లక్షల 10 లక్షల సంవత్సరాలనాటివని వీరు అభిప్రాయపడుతున్నారు.

రాజమండ్రి పొగాకు వర్తకుల హర్తాళ్

పన్ను విధింపుకు నిరసన

రాజమండ్రి, నవంబరు 24: రాజమండ్రి పొగాకు వర్తకులు (టోకు వ్యాపారులు, కమీషన్ వర్తకులు, చుట్టల దుకాణాలు) మొన్న 22 తేదీన రాజమండ్రిలో సంపూర్ణ హర్తాళ్ చేశారు. పాయంత్రము శ్రీ తిరుపతిరాయ కాంగ్రెసు భవనములో, శ్రీ మైలవరపు వెంకటకృష్ణ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు పల్లంకిసీతారావు, దూడి వీరాస్వామిరెడ్డి, కొప్పూరి నాగిరెడ్డి, శ్రీరామమూర్తి గారలు పొగాకుపై అమ్మకం పన్ను విధించుట అధర్మమని తగు ఉపన్యాసాలలో చెప్పారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ పొగాకు వర్తకులు రాష్ట్రసభ జరిపి, ఈ పన్ను విధింపులకు సామాన్య ప్రజలకు కలిగే నష్టము- వ్యాపారానికి సంభవించే యిక్కట్లూ ప్రభుత్వానికి ఒక రాయబారముద్వారా నివేదించాలని సలహా యిచ్చారు.

అపరే పన్నుల భారము ప్రజాసామాన్యము భరించలేనంత హెచ్చుగావున్నదని దేశంలో, సామాన్యుల కనపరమైన పొగాకుపై యిలా పన్ను విధించుట మరింతగా ప్రజను బాధించుటేయని ప్రభుత్వానికి తెల్పుతూ యీ సందర్భంలో శ్రీ కొప్పూరి నాగిరెడ్డి, శ్రీ దూడి వీరస్వామిరెడ్డి, శ్రీ పల్లికలతిబ్బాయి, శ్రీ పల్ల వరసింహారావు, శ్రీ దాట వరసింహరాజుగారు రాయబారవర్గముగా పంపుటకు తీర్మానించారు. (స్వ. వి.)

విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు

మద్రాసు, నవంబర్ 26: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ బి. ఆర్. పోమయాజులు యీ నెల 30 వ తేదీన పదవీ విరమణం చేయనున్నారు. ఆయన స్థానంలో ప్రస్తుతం సూపరింటెండింగ్ ఇంజనీరుగా పనిచేస్తున్న శ్రీ ఎస్. కే గణేశ్ ఆ పదవిలో నియమితులు కానున్నారు.

ఉన్న బియ్యాన్ని ఉప్పుడు చేస్తే

తాడేపల్లిగూడెంలో ధరల వృద్ధి

తాడేపల్లిగూడెం, నవంబర్ 25: తాడేపల్లిగూడెంలో అక్కుర్లు బియ్యం (164 పౌన్లు) రూ 42-12-0 అమ్ముతున్నారు. (కుంచం రూ 2-6-0) ధరలు నానాటికి విపరీతంగా పెరిగిపోతున్నాయి. చౌక అంగళ్లు లేవు. రాజకీయ పక్షాల అందోళన కూడా కనపడ్డం లేదు. ఇక్కడ సూటికి 75 మంది అక్కుర్లు, కృష్ణకాటు కలు ఎక్కువ మంది తింటారు. ఉప్పుడు బియ్యంగా వీటిని మార్చుతున్నందు వల్ల ధర పెరిగిపోయిందని తెలుస్తున్నది. ఉప్పుడు బియ్యం తయారు చేసే నిమిత్తం అక్కుర్లు పొలాల నుంచి రాగానే బస్తా రూ 24 కు కొనేస్తున్నారు. పాత అక్కుర్లు ధర 28-8-0 నుంచి 29-0-0 దాకా ఉన్నది. ఇవి ఇక్కడివారు ఇటీవల ఎరగని ధరలు.

(స్వ వి.)

జెక్ విమానప్రమాదం లో 23 మంది మృతి

10 మంది చైనా కళాకారులు సహా

జూరిచ్, నవంబరు 25: ఒక చెకోస్లొవేకియా విమానం, గత రాత్రి యిక్కడ కూలిపోయిన ఫలితంగా 28 మంది మరణించారు వీరిలో, సుప్రసిద్ధకళాసంస్థ పెకింగ్ ఓపెరాకు చెందిన 10 మంది చైనా కళాకారులుగూడా ఉన్నారు.

వీరు లాటిన్ అమెరికా పర్యటన ముగించుకొని మాతృదేశానికి తిరిగివస్తూ యీ ప్రమాదానికి గురి అయినారు

ఈ ఇల్యూషిన్ విమానాన్ని పోలియట్ పైలటునికి సంస్థ నిర్మించింది.

ఇది అప్పుడే జూరిచ్‌నుంచి ప్రాగ్‌కు బయలుదేరి స్విట్జర్లండ్, జర్మనీ పరిసరాలను చేరుకోగానే శేలను గద్దుకొని క్రేలిపోయిందని తెలుస్తున్నది.

పుదాసు హైకోర్టు సంఘ వార్షికోత్సవం

వ్యాయామ క్రీడలలో ఆటలలో పోటీలు

మద్రాసు, నవంబరు 25: మద్రాసు హైకోర్టుసంఘం వార్షిక దినోత్సవం నిన్న హైకోర్టు ఆవరణలో జరిగింది. ఈ సందర్భంలో వ్యాయామక్రీడలు జరిగినాయి. ఉలూరుపుర ఉద్యోగులు, పృచ్ఛులు యువకులు తక్కువ సిబ్బంది అనే తారతమ్యం లేకుండా పాటీలలో ఉత్సాహంతో పాలొన్నారు. ఉద్యోగుల పిల్లలకు కూడా కొన్ని క్రీడలు జరిగాయి.

పోటీలన్నీ ముగిసిన తరువాత రిజిస్ట్రారు శ్రీ యస్. కే గణేంద్రనాయుడు అధ్యక్షతన సాగిన పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. శ్రీ గణేంద్రనాయుడు పోటీల విజేతలను యితరులను అభినందించి బహుమతులు పంచిపెట్టారు.

ఈ క్రింది పోటీలలో విజేతలవారు విజయంపొందారు.

వందగజాల పరుగు: (1) కే ఆర్ పద్మనాభన్ (2) ఇ వి రఘువాచారి (3) టి.డి. రామచంద్రన్, గోలాసంచి పందెం (1) టి డి. కృష్ణస్వామి (2) నుల్లికి రజీవుద్దీన్ (3) కే. ఆర్. పద్మనాభన్; పోలీసుల గోలాసంచి పందెం (1) తులశీదాసం (2) మహిమదాస్ (3) డి. రాజగోపాల్; మూడుకాళ్ళపందెం (1) యస్. కృష్ణస్వామి, యస్. పార్థసారథి (2) యస్. సుబ్బరాయన్, లక్ష్మీనారాయణన్ (3) పి.దీనదయాళు; వైద్యనాథన్ బాలికల పందెం (1) ఇంద్రాణి (2) పరోజ (3) అశోకం; బాలురపందెం పెద్దవారు (1) త్యాగరాజన్ (2) విశ్వనీయన్ (3) హామ్యూల్ (చిన్నవారు) (1) వైద్యనాథన్ (2) జాగరాజన్ (3) పాయి నాథ్; రిలేపందెం (1) సి ఆర్. రాజగోపాల్ (2) పురుషోత్తం (3) రఘువాచారి; పెంటిల్ తిప్పగా పడిపోపందెం (1) పంగోబరావు (2) దేశన్ (3) ఆర్ జయరామ్; తాడు లాగడం తిరుపేంగడం బృందం బంట్రోతులకు పరుగు పందెము 35 యేండ్లకు తక్కువవారు (1) యస్. దేవిడ్ (2) కే అంతోని (3) ఆంబోస్ 35 యేండ్ల పైబడ్డవారు అబుల్ ఖాదర్ (2) మూధ పవి (3) జయరామన్.

పేపధారణలో వాగ్వైదగ్ధబృందం, జడ్జి ఛాంబర్, పోలీసు బి ఇన్ స్పెక్టరు కానిస్టేబిల్ వేషధారులు మెప్పుపొందారు.

సూయజ్ సమస్య

(1 వ పేజీ 8 కాలం తరువాయి)

బిటన్ ఫ్రాన్సు ఉద్యోగులతో బర్న్స్ సంప్రదింపులు

పయిడ్ రేవు, నవంబరు 25: బ్రిటిష్, ఫ్రెంచి ఉన్నత సైనికోద్యోగులతో సమితి సైన్యాధికారి శ్రీ బర్న్స్ సంప్రదింపులు జరిపారు. ఆ దేశాల సైన్యాలు పైదేశాలకు వెళ్ళడం విషయాన్ని, ఆక్రమించే ప్రదేశాలను సమితి సైన్యం ఆక్రమించే విషయాన్ని వీరు చర్చించారు.

పశ్చిమాసియా, ఈజిప్టులలోని బ్రిటన్ ఫ్రాన్సుల సైనికోద్యోగులకు శ్రీ బర్న్స్‌కు వ్యాగతం ఇచ్చారు ఈప్రాంతాలను సమితిపాలనకు ఎంతో వ్యతిరేకిస్తూ వచ్చిన అమెరికా సమితిదళం వచ్చి ఆక్రమించుకుని విషయాలను తెలుపుతారు. పయిడ్ రేవును సమితి దళానికి రేవు పటణంగా ఉండడానికీ, అక్కడ సమితి దళాలను ఉంచడానికీ శ్రీ బర్న్స్ ఏర్పాటు పూర్తిచేస్తున్నారని కైరోలోని సమితి సమాచార కేంద్రం తెలిపింది.

బ్రిటన్, ఫ్రాన్సు సైనికోద్యోగులతో శ్రీ బర్న్స్ మాటాడతారని మొదట తెలియగు. నిరీక్షణ కార్యక్రమం ప్రకారం ఈయన స్థానిక ద్యోగులతో కలిసి కోరారని. ఈ ఉద్యోగులు సమావేశంలో పాల్గొన్న కొన్ని గంటల తరవాతే కాని తనవిషయం తెలియలేదు.

పయిడ్‌లో ఉన్న వాయుదళ కార్యక్రమంపైనా, బుధవారంనాడు వచ్చే యుగోస్లావ్ దళ కార్యక్రమంపైనా బ్రిటన్, ఫ్రాన్సు ఉద్యోగులు మాటాడి ఉంటారని తెలుస్తోంది.

ఈజిప్టు ప్రజలకూ, ఆంగ్లో ఫ్రెంచి సైన్యాలకు ముప్పు ఘర్షణలను కాకుండా మాడిపోమే తగు బాధ్యత అని వాయు సైన్యాధికారి తెలిపారు. కాని శాంతి భద్రతలకు సంబంధించి వచ్చే సంఘర్షణలపై వ్యవహరించే బాధ్యత తమదేనని బ్రిటన్ ఉద్యోగి ప్రకటించాడు.

ఈ చర్చలు ముగించుకొని శ్రీ బర్న్స్ కైరోకు బయలుదేరారు. సంప్రదింపుల విషయమై మాట్లాడడానికి ఆయన నిరాకరించారు. బయలుదేరే ముందు ఈయన వాయు సైనికులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు.

సమితి దళం

తాత్కాలికం మాత్రమే

సమితి దళానికి సైనికోద్దేశాలు ఏమీ లేవని శ్రీ బర్న్స్ తెలిపారు. సమితి తీర్మానం ప్రకారం శాంతి భద్రతలను నెలకొల్పడానికీ ఈ సైన్యాలు ఇక్కడ తాత్కాలికంగా మాత్రమే ఉంటాయనికూడా ఆయన స్పష్టం చేశారు.

శ్రీ బర్న్స్‌తో జరిపిన సంప్రదింపులలో బ్రిటన్ సైనికుల ఉపసంహరణ విషయం చర్చించలేదని బ్రిటిష్ ఉద్యోగి జనరల్ స్టాన్‌ఫిల్ తెలిపారు. పయిడ్ రేవులో సమితి దళాలు, యుగోస్లావ్ దళం రాకను, సమితి దళానికి కావలసిన పరికరాలను, పరఫరాలను పయిడ్ రేవును ఉపయోగించడాన్ని గురించి సంప్రదింపులు జరిగాయని ఆయన తెలిపారు. సైనిక ఉపసంహరణకు నిర్దిష్ట తేదీకాని, కార్యక్రమంగాని లేదనికూడా అన్నారు. సమావేశంలో సైనిక విషయాలను గురించి మాత్రమే మాట్లాడారనీ, రాజకీయ సమస్యలు ప్రస్తావించలేదనీ ఆయన అన్నారు. సమితి దళంలో సభ్యులను చేర్చుకోవడే విషయంకూడా ప్రస్తావనకు రాలేదు పయిడ్ రేవును ఉపయోగించుకోవడానికి సమితికి ఎలాంటి ఆర్థ్యంతరంలేదని ఆయన తెలిపారు.

హామర్‌షెల్డ్‌కు నివేదిక

పయిడ్ రేవునుండి కైరోకు తిరిగి వచ్చిన అనంతరం తన సంప్రదింపుల ఫలితాలనుగురించి ఒక నివేదిక తయారు చేశారు. దీనిని శ్రీ హామర్ షెల్డ్‌కు పంపిస్తారు

కెనడా సేనలు

సమితిదళంలో చేరడానికి కెనడా సైనిక ఉద్యోగులు, సైనికులు 142మంది పెపుల్స్ నుండి బయలుదేరారు వీరితో ఇప్పటికి సమితి దళ సంఖ్య 1250 కు చేరుతుంది. వీరు స్విస్ విమానంలో వెళ్లారు.

వాల్టానుండి బ్రిటన్ నౌకప్రయాణం

మాల్టారేవునుండి ఒక బ్రిటిష్ నౌక ఎక్కడికో బయలు దేరింది. ఈజిప్టు నుండి బ్రిటిష్, ఫ్రెంచి ప్రజల బహిష్కరణను జాప్ అనులలో పెడితే వీరి రక్షణకు గాను ఓడను తూర్పు మధ్యధరా సముద్రానికి పంపించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఉద్యోగులు ఏమీ వ్యాఖ్యానించలేదు. మాల్టానుండి బ్రిటిష్ కమాండరు పర్గ్రెగ్రాంథమ్ విమానంలో బయలు దేరారు. వీరు ఎక్కడకు వెళిందీ చెప్పడానికి వీలులేదని నౌకాదళ ఉద్యోగులు అన్నారు.

బహిష్కరణ ఉత్తర్వు సవరణ

వారం, పదిరోజులలో ఈజిప్టును వదిలిపోవాలని బ్రిటిష్, ఫ్రెంచి ప్రజలకు చేసిన ఉత్తర్వును ఈజిప్టు సవరించిందని ఫ్రెంచి వార్తాసంస్థ తెలుపుతోంది దేశాన్ని వదిలిపోవడమో, ఖైదులో ఉండడమో తేల్చుకోవడానికి ఈజిప్టు ప్రభుత్వం వీరికి అవకాశం ఇచ్చిందట. మొదట బ్రిటిష్, ఫ్రెంచి ప్రజలందరినీ ఖైదులో ఉంచాలని ఈజిప్టు భావించిందట. కాని ఈదేశాల తరఫున ఈజిప్టులో వ్యవహరిస్తున్న స్విస్ రాయబారి ఇంగుకు దరఖాస్తు తెలియజేశారట.

జోర్డాన్‌లోని బ్రిటిష్ ఉద్యోగుల రాజీనామా

జోర్డాన్ ప్రభుత్వ ఆధిపత్యంలో పనిచేస్తున్న బ్రిటిష్ ఉద్యోగులంతా తమ పదవులకు రాజీనామా ఇచ్చారని కైరో రేడియో ప్రకటించింది.

సలహాదారుల నియామకం

సూయజ్ కాలువ మరమ్మతులకు సంబంధించిన కార్యక్రమంపై సలహా యీయడానికి శ్రీ హామర్ షెల్డ్ ముగురు నిపుణులను సలహాదారులుగా నియమించారు ప్రపంచ బ్యాంకు అభివృద్ధి కార్యక్రమాల సలహాదారు ఇదివరలో పెనామా కాలువను నిర్వహించిన ఇంజనీరు జనరల్ ఆర్. ఎ. హీలర్ కాలువ మరమ్మత్తులపై సలహాఇస్తారు. ఇతర సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొనడంలో ఒక న్యూయార్క్ బ్యాంకు డైరెక్టర్ అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ జె మార్ కొయ్ సలహా ఇస్తారు. కార్యాలయానికి సంబంధించిన వ్యవహారాలను ఆల్ ఫ్రెడ్ జార్ కాజక్ చూస్తారు ఈయన సమితి కార్యాలయంలో ఒక ఉపకార్యదర్శిగా ఉన్నారు. కాలువ మరమ్మతుల విషయంలో ఎంతమాత్రం ఆలస్యం జరగదని హామర్ షెల్డు చెప్పారు.

శ్రీ హేలర్‌తో హామర్ షెల్డు సంప్రదింపులు జరిపారు.

ఎనిమిది వేల టన్నుల బరువుగల ఓడలు వెళ్ళడానికి వీలుగా 160 అడుగుల వెడల్పు, 25 అడుగులలోతువరకూ కాలువను తమ సిబ్బంది బాగుచేసినట్లు బ్రిటన్ నౌకాదళ ఉద్యోగి తెలిపాడు.

తీర్మానం అమలుపై సమితి పరిశీలన

శనివారంనాడు సమితి ఆమోదించిన తీర్మానాలను బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌లు ఎంతవరకూ అమలులో పెట్టేందీ, పోమవారంనాడు జరిగే సమితి సమావేశంలో పరిశీలిస్తారు. తీర్మానం ఆమోదించి ఇప్పటికి 86 గంటలు కావస్తుంది. వెంటనే తమ సైన్యాలను తొలగించాలని బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌లకు సమితిచేసిన హెచ్చరికను అమలుపెట్టడానికి ఈ వ్యవధి చాలు. ఐతే ఈ వ్యవధిలో ఈ దేశాలప్రభుత్వాలు ఎలాఉన్నదీ పరిశీలించి, ముందు కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు. తీర్మానంలో ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు మొదట ఉపయోగించిన తీవ్రభాషను కొంతవరకూ తగించాయి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ దేశాలను అభిశంసించి, రెండవసారు సమితి తీర్మానించింది. ఈతీర్మానాన్ని కూడా ఖాతరు చేయకుండా, బురాక్రమణదారులు తమ సైన్యాలను ఈజిప్టు భూభాగం నుంచి కదపకపోతే ఈదేశాలపై ఆర్థిక ఆంక్షలను ప్రయోగించాలని ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు సమితిలో ప్రతిపాదించాలని భావిస్తున్నాయి. ఈ విధానాన్ని అవలంబించి నందుకు ఈ దేశాలను పలెత్తుమాట కూడా అనలేదు. ఎందుచేతనంటే సమితి తీర్మానాలను బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌లు లెక్క చేయలేదన్నది స్పష్టం కాలేదు.

ఈపరిస్థితులలో అమెరికాకు కూడా ఈ ప్రతిపాదనను సమర్థించడం తప్ప గత్యంతరం లేదు.

తెలివి తక్కువ పనివల్ల బ్రిటన్‌కు రెండు నష్టాలు

కార్లిల్ (ఇంగ్లండ్), నవం 25: ఈజిప్టుపై దండయాత్రకు తెలివి తక్కువగా పూనుకొనడంవల్ల బ్రిటన్‌కు రెండు నష్టాలు కలిగాయని కార్మికపక్ష నాయకుడు శ్రీ గైట్ స్కెల్ అన్నారు. కాలువను మూసివేసి నందువల్ల ఆర్థికంగా బ్రిటన్ దెబ్బ తిన్నదనీ, అరబ్ రాజ్యాల నుండి వచ్చే మూడు పరఫరా గొట్టాలను ధ్వంసం చేశారనీ, పశ్చిమాసియా ప్రాంతంలో రష్యా ప్రభావం అధికం బైపోందనీ ఆయన అన్నారు.

ఈజిప్టు భూభాగంనుండి బ్రిటన్ సైన్యాలు వైదొలగాలని స్పష్టంచేస్తూ ఆయన ఇలా అన్నారు: "కాలువ ప్రాంతంలో సమితి సైన్యాలు సమర్థంగా పని చేస్తున్నాయని బ్రిటిష్ ప్రభుత్వానికి నమ్మకం కుదిరినంతకూ అక్కడ మన సైన్యాలు ఉండాలని ప్రభుత్వం అంటోంది. ఇలా నిర్ణయించడానికి మనకు ఉన్న హక్కు ఏమిటి? సమితి దళం ఎంత ఉండాలో, అది చేసే పని ఏమిటో మొదలైన విషయాలు సమితికి సంబంధించినవే కాని బ్రిటిష్ ప్రభుత్వానికి ఏమీ ప్రమేయంలేదు సైన్యాలను ఉపయోగిస్తామనే చెదిరింపులతో బ్రిటన్ ఫ్రాన్సులు తమ అభిప్రాయాన్ని రుద్దాలని చూస్తున్నాయని ప్రపంచం అనుకొంటోంది. ఈ అనుకోవడంతో సరిపోతే బాగా ఉంటుంది. కాని ఇలా ప్రవరించడానికి బ్రిటన్ ఫ్రాన్సులకు ఏ జిహమూ అంగీకరించదు. ఈవిషయంలో సమితికి ఎలాంటి చికాకూ కలిగించకుండా, కోరిన వెంటనే చేయగలిగిన సైన్యాలను ఉపసంహరించడం మంచిది. ఇలా ప్రవర్తిస్తే, బ్రిటన్‌కు ఎంతో లాభం ఉంది. తిరిగి అమెరికాతో స్నేహం ఏర్పడేదేమో, మనకు అమెరికా సాయం పరఫరా చేయడం జరగడానికి అవకాశం ఉంది. ఇజ్రాయిల్ కాక్కులను గురించి చూస్తే, పశ్చిమ రాజ్యాలలో ఇంకా స్నేహితులు కొందరు ఉన్నారని అరబ్ రాజ్యాలకు చెప్పి చెప్పాలి. తిగాదాలకు దూరంగా ఉన్న ఆగ్రరాజ్యం అమెరికా ఒక్కటే. అరబ్ సమస్యపరిష్కారంలోను పశ్చిమాసియా విధాన నిర్ణయాలు రూపొందించుకొనడంలోను భారతి, అమెరికాల వంటి దేశాల సహాయం పొందడం మంచిది."

బ్రిటన్‌ను అమెరికా భయపెట్టిందట

సుయజ్ కాలువ సమస్యలోని వివాదంతోను ఆర్థిక ఆంక్షలతోను బ్రిటన్‌ను అమెరికా భయపెట్టిందని కన్సర్వేటివ్ పక్ష నాయకుడు శ్రీ జాలియన్ అమెరీ అన్నాడు సూయజ్ నుండి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణకు కారణమేమ అమెరికాను తాయన దుయ్యబట్టారు బ్రిటిష్ పట్ల అమెరికా ఎంతో మొరటుగా ప్రవర్తిస్తూ మన సైన్యాలను ఉపసంహరించమని ఒత్తిడిని చేస్తోందనీ, దీనికి సమాధానంగా ఇంత మొరటుగానూ ఉపసంహరించేది లేదని చెప్పాలనీ తాయన అన్నాడు.

గాజా పరిశీలనకు ఇద్దరి నియామకం

న్యూయార్క్, నవంబరు 25 ఇజ్రాయిల్ ఆక్రమణలో ఉన్న గాజా ప్రాంతంలోని పరిస్థితిని పరిశీలించి, నివేదిక సమర్పించవలసిందిసమితిదళంలోని ఇద్దరు ఉద్యోగులను శ్రీ హామర్ షెల్డ్ ఆదేశించారు. సమితి కార్యనిర్వాహక ప్రతినిధుల పరిశీలనకు అధ్యక్షురాలు లేదని ఇజ్రాయిల్ చెప్పిన విషయం పాఠకులు విదితమే.

జోర్డాన్ సరిహద్దులోని ఇరవైమైళ్ల దూరంలో ఇజ్రాయిల్ సైన్యాలు ఒక ఆరబ్ సైనికుని కాల్చివేసంపారని ఇజ్రాయిల్ సైనికోద్యోగి ప్రకటించారు ఈతనివిద్ద ఈజిప్టుకు సంబంధించిన కాన్ని కాగితాలు, ఇజ్రాయిల్ పై ఒక ఒక నివేదిక దొరికాయట.

గాజాలో సైనికపాలన

తెల్‌అవీవ్, నవంబరు 25: గాజా ప్రాంతంలో సైనిక పరిపాలనను నెలకొల్పాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం నిర్ణయించింది.

బ్రిటిష్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలను తక్షణమే వైదొలగమని సమితిచేసిన తీర్మానం తరువాత పరిస్థితిని ఇజ్రాయిల్ ప్రభుత్వం పరిశీలించింది.

గాజాప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో సైనికాధికారులు తీసికొన్న చర్యలను ప్రధాన, రక్షణ మంత్రులు మంత్రివర్గ సభ్యులకు తెలిపారట. ఈ చర్యలు పన్నిటినీ మంత్రివరం ఆమోదించింది. గాజా, ఇతర పరిసర జిల్లాలలో పురపాలక సంఘాలను నెలకొల్పాలనీ, ఆహారాది సరఫరాలలో సమితి సేవ్యంలో సహకరించాలనీ, తీరంలో చేపలను పట్టడానికి అవకాశాలను కల్పించాలనీ, ఈప్రాంత

సైన్సు ప్రదర్శనలు

డాక్టరు భగవంతం విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: సైన్సు ప్రదర్శనలను ఏర్పాటుచెయ్యడం అనేది విశ్వవిద్యాలయం కార్యక్రమాలలో కీలకమైనదిగా ఉండాలని సైన్సు కళాశాలలో ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టరు ఎస్. భగవంతం అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా చెప్పారు: "విద్యార్థులు కానివారికికూడా శాస్త్ర విజ్ఞానాన్ని అందజేయడం ఇటువంటి ప్రదర్శనాల ఉద్దేశం. అందువల్ల సిద్ధాంతాలను వివరించి విషయాలను తెలియచెప్పే ప్రదర్శనలను ఏర్పాటు చేయడం అవసరం. ఈప్రదర్శనను ఏర్పాటుచేసినవారిని అభినందిస్తున్నాను. ఆధునిక ప్రయోగాలనుకూడా విద్యార్థులకు చక్కగా తెలియచేసేందుకు వీలుగా సైన్సుబోధన జరగాలి."

అతిథులకు శ్రీ రామారావు స్వాగతం చెప్పారు. శ్రీ కె. వి. రామలింగారెడ్డి వందన సమర్పణ చేశారు.

విమానాల సంస్థ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: ఉద్యోగాలలో నుంచి తొలగించదలచిన పట్టు వీరంపేటలోని వైమానిక కళాశాల విమానాల శిక్షణ విభాగంలోని 250 మంది ఉద్యోగులకూ ఇచ్చిన ఉత్తరువులను ఉపసంహరించుకోవలసిందిగా నిన్న ఇక్కడ జరిగిన సభలో విజ్ఞప్తి చేశారు. సుమారు వెయ్యిమంది ఉద్యోగులు సభకు వచ్చారు.

సభకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది. తొలగింపు ఉత్తరువులను ఉపసంహరించి, విమానాల సంస్థ ప్రస్తుత వ్యవహారాలను విచారణ జరిపించవలసిందిగా విజ్ఞాపనాలు చేశారు. అఖిలభారత విమానాల సంస్థ పనివారి సంఘం సర్వసభ్య సమావేశం ఈనెల 29 న ఇక్కడ జరుగుతుంది. ఇకముందు ఉద్యోగులు చేయవలసిన కృషి ఆ సమావేశంలో నిర్ణయిస్తారట.

ఈ సంస్థను బెంగుళూరులోని హిందూస్థాన్ విమానాల సంస్థ తన నిర్వహణలోకి తీసుకోనున్నది కనుక 1957 జనవరి మొదటితేదీనుంచీ ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ఈనెల 21 న తేదీన 250 మందికి ఉత్తరువులు జారీ చేశారు.

అభివృద్ధికి సహాయపడండి

స్త్రీలకు శ్రీమతి త్రివేది విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: మహిళలు చిన్న చిన్న మొత్తాలుగా డబ్బు నిలవచేసే కార్యక్రమాన్ని జయప్రదంచేయడం ద్వారా అభివృద్ధి పనులకు సహాయపడవలసిందిగా ఈనెల 30 న రాజభవనంలో జరిగిన సమావేశంలో మహిళలకు శ్రీమతి కుసుమ్ త్రివేది విజ్ఞప్తిచేశారు. పేవా సంఘాల కార్యకర్తలు సంస్థల ప్రతినిధులూ సుమారు 75 మంది సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ఉద్దేశాలను శ్రీమతి జ్ఞా5కుమారి హెడా వివరించారు.

మహిళల ఆదాయ పేకరణ కార్యక్రమానికి ఇటీవల ఏర్పడిన సలహా సంఘం సంగతి సమావేశానికి శ్రీమతి త్రివేదీ ఎరుకపరచారు. ఇంతవరకూ జరిగిన కృషిని వివరించి సాంఘిక శ్రేయస్సుతో సంస్థల కృషితో సహకరించవలసిందిగా కార్యకర్తలకు శ్రీమతి త్రివేదీ విజ్ఞప్తిచేశారు.

జాతీయాదాయ పేకరణ రాష్ట్ర సలహాసంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి హెమవతి, ప్రాంతీయాధికారి శ్రీ జగన్నాథాచారి, సంగ్రహాలు శ్రీ మహీది నవాజ్ ముందుముల నరసింగరావు, శ్రీయుతులు పత్వాల్కర్ ఎ. జి శాయుడుకూడా ప్రసంగించారు. శ్రీమతి హెడా వందన సమర్పణ చేశారు.

నిపుణుల కొరత

మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 25: తగినంతమంది సాంకేతిక నిపుణులను తయారుచేయడానికి ప్రస్తుతం ఉన్న చిక్కులను తొలగించవలసిందిగా పరిశ్రమలమంత్రి శ్రీ పల్లారి బసవరాజు విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి రాధాబాయ్ పర్నీట్కర్ వైద్యపాఠశాల ద్వితీయ వార్షికోత్సవానికి అధ్యక్షతవహించిన మంత్రి పై విజ్ఞప్తి చేశారు.

ఈ పాఠశాలకు శ్రీమతి పర్నీట్కర్ రు 30 వేలు విరాళంగా ఇచ్చారు. ఆంధ్రలో ప్రస్తుతం 32 వేలమంది వైద్యులు అవసరమని పాఠశాల పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ శ్రీధరరావాయ్ వివరించారు. వాలంటు వైద్యకళాశాలల్లోనూ కలిపి పాలకు 200 మందికంటే ఎక్కువమంది శిక్షణపొందే అవకాశం లేదన్నారు.

ఆసుపత్రి ఒకదానిని డాక్టరు వి వి పటాంకర్ ప్రారంభిస్తారని చెప్పారు.

గవర్నరు, శ్రీమతి వేదీ భూమ్యాదాయ శాఖమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పండితులను పంపించారు. శ్రీ సుందరం వందన సమర్పణచేశారు.

హైదరాబాదులో జరిగిన సమ్మె

పనివారి కోర్కెల పరిశీలన

హైదరాబాదు నవంబరు 25: అక్టోబరులో నగరంలో 25రోజులు జరిగిన పనివారి సమ్మెకు సంబంధించిన సమస్యలన్నింటిని కార్మికశాఖ కమీషనరుతో హైదరాబాదు మజ్ దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఎస్ మహాదేవ్ సింగ్ చర్చించాలని కార్మిక నాయకులతో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జరిపిన చర్చలలో చివర ఫలితంగా నిర్ణయించారు.

అక్టోబరులో 25 రోజులు నగరంలో సమ్మెజరిగింది. ముఖ్యమంత్రి కలిపించుకోగా సమ్మెను విరమించారన్న సంగతి పాఠకులకు తెలిసిందే.

శ్రీ మహాదేవ్ సింగ్‌తో సంప్రదింపులు జరిపిన తరువాత ప్రభుత్వానికి కార్మికశాఖ కమీషనరు నివేదిక పంపిస్తారు. శ్రీ సింగూ ఆయన అనుచరులు చర్చలలో అవి నివేదికను ముఖ్యమంత్రి, కార్మికశాఖ కమీషనరూ పరిశీలిస్తారు.

విన్న జరిగిన చర్చలలో ముఖ్యమంత్రి, నీటిపారుదల సౌకర్యాల శాఖమంత్రి కార్మికమంత్రి, శ్రీయుతులు వి. ఎస్. మహాదేవ్ సింగ్, గోవిందాచారి, శ్రీ రాజారామ్ పాల్గొన్నారు.

పనివారికి శాశ్వతాలిక సహాయం చేసి, వేతనాల నిర్ణాయక సంఘం నివేదిక పరిశీలనకు ఇప్పుడు నియమించిన ఇద్దరు సభ్యుల సంఘాన్ని వ్యాయాధికారులుగల ఒక ఒక సభ్యుడుంటే ట్రిబ్యునల్‌గా మార్చిందనుకుని ఈ చర్చలలో మంత్రులకు శ్రీ మహాదేవ్ సింగ్ వివరించారు. సమ్మె కాలానికి పనివారికి వేతనాలు ఇవ్వాలని కూడా కోరారు.

పత్రికల ప్రతినిధులకు శ్రీ సింగ్ ఇట్లా చెప్పారు:

"వివాదాల పరిశీలనకు సంఘాలను నియమించే పద్ధతి మజ్ దూర్ సంఘానికి ఆమోదయోగ్యంకాదు. ఎందుచేతనంటే సంఘంచేసేది సిఫార్సులు మాత్రమే. ప్రభుత్వం వాటిని ఆమోదించవచ్చు లేదా తోసివెయ్యవచ్చు. అదీకాక సంఘం రహస్యంగా విచారణ జరుపుతుంది. వారి సిఫార్సులను విధిగా ప్రభుత్వం ప్రకటించాలన్న నిబంధనేమీ లేదు."

"ట్రిబ్యునల్ సంగతి అట్లాకాదు. ట్రిబ్యునల్ చెప్పేతీర్పు న్యాయస్థానం ఇచ్చే తీర్పువంటిది అవుతుంది. అందుకని ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలూ, తదితర సంస్థలలోని పనివారి వేతనాల స్థితిగతుల పరిశీలనకు ట్రిబ్యునల్‌ను నియమించవలసిందిగా మజ్ దూర్ సంఘం కోరింది.

తెలివిగల వారికి విద్యాసముపార్జన సహాయం

భారతప్రభుత్వ పథకం

హైదరాబాదు, నవంబరు 25 తెలివిగల పేద విద్యార్థులు విశ్వవిద్యాలయం, సాంకేతిక శిక్షణా కేంద్రం, వృత్తి విద్యాకేంద్రాలలో విద్య నేర్చుకునేందుకు సహాయపడే పథకం ఒకదానిని భారత ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ పథకం ప్రకారం స్కూల్ ఫైనలు, మెట్రిక్యులేషన్, సీనియర్ కేంబ్రిడ్జి పరీక్ష, ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు, అతర్వాతి (భారతశిక్షణలో) విద్యాభ్యాసం చేసేందుకు ప్రభుత్వం విద్యాసముపార్జన వేతనాలను ఇస్తుంది. ప్రథమ శ్రేణి అనే పద్ధతిలేని పరీక్షలలో మాటికి 60 మార్కులు వచ్చే విద్యార్థులకు ఈ సహాయం ఇస్తారు. 1955-56 ఆఖరుకు జరిగే పరీక్షలలో పైన వివరించిన మార్కులు వచ్చే పేద విద్యార్థులకు 1956-57 లో ఈసహాయం లభిస్తుంది. ఇవ్వవలసిన మొత్తం విద్యాసముపార్జన వేతనాలలో మాటికి 10 వంతులు సాంకేతిక శిక్షణ పొందదలచిన సాంకేతిక శిక్షణా కేంద్రాలని కార్మికుల పిల్లలకు కేటాయించారు. అతి రగతి నుంచి సహాయం పొందడానికి అవసరమైన యోగ్యతలున్న విద్యార్థులు లభించకపోతే మిగతా పారిశ్రామిక సంస్థలలోని కార్మికుల పిల్లలకు ఈ సహాయం ఇస్తారు.

ప్రభుత్వం గుర్తించిన, లేక ధన సహాయం ఇచ్చే విశ్వవిద్యాలయాలూ, వాటి అనుబంధ కళాశాలలూ, సాంకేతిక శిక్షణా కేంద్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలోని విద్యాసంస్థలలో పేటి పైనా పథకం ఈసహాయం పొందే విద్యార్థులు చేరి చదువుకోవచ్చు.

గిరిజన సంక్షేమ కార్యాలయం ఖైరతాబాదులో ఏర్పాటు

హైదరాబాదు, నవం 25: ఖైరతాబాదులో ఇదివరకు జల విద్యుచ్ఛక్తి శాఖ పర్యవేక్షణ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం ఉన్న భవనంలో గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయం ఏర్పాటు చేశారు.

సుఖరంజాహీ రోడ్డులో సి. బి. ఎస్. 4 వ నెంబరు భవనంలో మహిళా సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయాన్ని, సి. బి ఎస్. 79 వ నెంబరు భవనంలో ప్రభుత్వ సీనియర్ అనువాదకుని కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.

హైదరాబాదు (బేగంపేట) విమానాశ్రయంలో డా॥ బూర్గుల రామకృష్ణరావుకు వీడ్కోలు దృశ్యాలు.



ఆంధ్రప్రదేశ్ మంత్రులతో శ్రీ రామకృష్ణరావు.

డా॥ రామకృష్ణరావు ముఖ్యమంత్రిగా ఉండగా అనేక సందర్భాల్లో ఫొటోలు తీసిన శ్రీ కోపన్ వారికి ఫొటోలను బహూకరిస్తున్నారు.

రామకృష్ణరావు దంపతులు—(హోబాగ్రాఫ్)

హైదరాబాదు సహకార సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు (ఇటీవల జరిగిన సహకార మహాసభలో) ముఖ్యమంత్రికి స్వాగతమిస్తున్నారు.

కంచుపాత్ర కర్మాగారాల యజమానులు

కాకినాడ, నవంబరు 26. ముడిసరుకు ముఖ్యంగా కిల్జుబొగ్గు కొరవడినందిగా లభించనందువల్లనూ, తి యూ రైన సరుకు సక్రమంగా అమ్ముడు కాకపోవటంవల్లనూ ఇకమీదట తమ కర్మాగారాలను వారంలో 5 రోజులు మాత్రమే పనిచేయించాలని కంచుపాత్ర పరిశ్రమల యజమానులు ఇటీవల తీర్మానించారు.

కార్మికులకు జీతాలు ఇచేటప్పుడు వారానికి 1½ రోజుల జీతం ఇవ్వవక్కరలేదని కూడా వీరు నిశ్చయించుకున్నారు.

కార్మికులు ఈమార్పు ముందుగా తెలియ జేయకుండానే రెండురోజుల పాటు పనికి రారేపోయారు. మధ్యవర్తులు కుదిర్చిన రాజీమూలంగా పనిచేస్తున్నారు.

భారతదేశంలోనూ ఈజిప్టు స్థితి వస్తుంది!

జమ్మికుంట, నవంబరు 24: ఆంధ్ర సోషలిస్టుపార్టీ మొదటి మహాసభను ప్రారంభిస్తూ డా॥ రామ్ మనోహర్ లోహియా, ఎప్పుడో అప్పుడు దేశంలో ఆర్థిక ప్రతిష్టంభనం ఏర్పడుతుందనీ, అది ఏర్పడ్డప్పుడు ఈజిప్టులో లాగా విదేశాలవారు దేశ వ్యవహారాలలో ప్రవేశం పెట్టుకుంటారనీ, దేశం విప్లవం తిప్పకుండా వస్తుందనీ, అది శాంతియుతంగా జాతులు అన్నీ రాజకీయ శక్తులు దూసివలసివున్నదనీ కొన్ని రాజకీయ జోస్యాలు చెప్పారు.

శ్రీ పి.వి.జి. రాజు ఈసభలో మాట్లాడుతూ ఆంధ్ర తెలుగు పరివారాన్ని తగాదాలను అర్థంలేనివిగా ఖండించారు. ఆంధ్రదేశంలో పరిపాలన సరిగా పాగడంలేదన్నారు.

డా॥ లోహియా దేశంలోని రాజకీయ పక్షాలలో పట్టు వున్నదనీ, దీన్ని కడిగివేయడానికి రాజకీయ శక్తుల సంఘాన్ని ఏర్పాటు చేయడం మంచిదనీ సూచించారు. ఈసంఘం పనులు రెండు. (1) రాజకీయ పక్షాల పథ్యత్వాన్ని గూర్చి తెలిపి చెయ్యడం (2) ప్రతి పార్టీ చేసిన తీర్మానాలనుగురించి వాటిని అది ఎన్ని పార్టు ఉల్లంఘించాయో బాహాటంగా ప్రజలకు తెలియ చెప్పడం ఈ రెండు పనులు ఈ సంఘం చెయ్యాలి అన్నారు.

రాజమండ్రిలో చౌకదుకాణాలు

రాజమండ్రి, నవంబరు 26: పట్టణంలో రెండు చౌకబియ్యం దుకాణాలు ఏర్పాటుచేశారు. శేరు అ7పైసలకు అమ్ముతున్నారు. విడిగా మార్కెట్లో కుంచం బియ్యం రు 2.8.0 చొప్పున అమ్ముతున్నారు (4 శేరు) బస్తారు 60 అమ్ముతోంది.

ప్రణాళికద్వారా మేలు

ప్రజాసోషలిస్టు విమర్శ

తెంగుళూరు, నవంబరు 24: ఇప్పుడు వున్న విధంగానే రెండో పంచవర్ష ప్రణాళికను వుంచి, అమలుపరిస్తే ప్రజలకు మేలు ఏమాత్రమూ జరగదని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడు తీర్మానించింది.

ఇప్పుడువున్న పద్ధతి కొనసాగితే దేశానికి మేలు జరగదు. సాధారణజనానికి లాభంకల్గదు. ఇవి అన్నీ జరగాలంటే ఈ ప్రణాళిక సంపూర్ణంగా మార్చాలిఅని వీరు ఈ తీర్మానంలో అన్నారు.

ఈతీర్మానాన్ని అనుసరించి ఈ ప్రణాళికను ఇప్పుడువున్న విధంగానే అమలుజరిపితే రెండేళ్లు వెనక్కిపట్టి కుతంత్రవ్యాపారస్తులు, పెట్టుబడిదార్లు బలపడిపోతారు ఆర్థికరంగంలో పెద్ద పెట్టుబడిదారీ కుతంత్రవ్యాపారం పెరిగిపోతుంది. పెట్టుబడిదార్ల ఆదాయం, విధూతి బహ్మాండంగా పెరిగిపోతాయి

ప్రభుత్వం ఎన్నైజసుంకాలను విధించడాన్ని గూర్చి కూడా వీరు ఈ తీర్మానంలో విమర్శించారు. ఈరకం సుంకాల భారాన్ని అంతా ప్రజలే భరించవలసి వుంటుంది గాబట్టే ఇవి సోషలిస్టు సుంకాలు కావు అన్నారు. వీటికి బదులు అధిక లాభాలమీద పన్ను, పెట్టుబడి అర్జనల పన్ను మొదలైన మార్గ సుంకాలను విధించాలని సూచించారు.

ఈప్రణాళికలో వ్యాపారాయిక ఆర్థికతను గూర్చి ప్రపక్కి లేకపోవడం పెద్ద లోపం అని ప్రజాసోషలిస్టు కార్యవర్గం భావిస్తున్నది ఈవ్యవసాయరంగాన్ని ప్రభుత్వం ఇందులో ఉదాసీనంగా చూస్తున్నట్లు కూడా వీరు భావిస్తున్నారు ఆటాగే చిన్న పరిశ్రమల ద్వారానూ కుటీర పరిశ్రమల ద్వారానూ జనపదాలను పారిశ్రామికం చేయడం విషయంలో కూడా ఈ ప్రణాళిక ఉత్సాహరహితంగా కన్పిస్తున్నదని అన్నారు.

రెండో ప్రణాళికలో సోషలిస్టుపద్ధతి సమాజాన్ని సృష్టించడం లక్ష్యంగా చెప్పినా, అది నిజంగా కనపడేదని ప్రణాళికను పరీక్షించడానికి ప్రభుత్వం పాంఫిక-పెట్టుబడిదారీ సమాజాన్ని సృష్టించాలని ప్రయత్నిస్తున్నట్లు వ్యక్తం అవుతోంది ఈ తీర్మానం తెలుపుతున్నది. ఇటువంటి సమాజంలో సోషలిజం ఎప్పుడూ కల్గిల్లదని స్పష్టం చేస్తున్నది.

ఈ తీర్మానంలో లోటు ఆర్థిక విధానం ఖండింప బడింది. ఇందువల్ల ద్రవ్యోల్బణం అధికం అయి, నీదకు, భిక్షకు జీవితం కష్టమైపోతుంది. అంతేగాక ప్రణాళిక ఖర్చులు పెరుగుతాయి. దాని అమలు కష్టమైపోతుంది అని వీరు అంటున్నారు.

ఈ ప్రణాళికలో నిరుద్యోగాన్ని నిర్మూలించ గలమన్న ప్రభుత్వం మాటలు కూడా తీర్మానానికి నిల్వవనే ఈ తీర్మానం అంటున్నది. పైగా ఈ ప్రణాళిక కాలంలో నిరుద్యోగం విధిగా అధికమై తీరుతుందని జాడిస్తున్నది. ఈప్రణాళికల్ల రైతులకు ఎంత మాత్రం మేలు జరగదు అన్న మాట కూడా ఇందులో వుంది.

ఆంధ్రప్రదేశ్ ముస్లిముల సభ

సెలూరు, నవంబరు 22. ఆంధ్రప్రదేశ్ ముస్లిముల మహాసభ డిసెంబరు 9 వ ఇక్కడ జరుగుతుంది. మద్రాసు ఎగువ సభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. యం. అల్లాపిచ్చై అధ్యక్షత వహిస్తారు. శ్రీ మెహదీనవాజ్ ప్రారంభిస్తారు వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకు ముస్లిముల సహకారం సంపాదించడమే యీసభ లక్ష్యమని తెలుస్తున్నది.



స్వచ్ఛమైన చల్లని కాంతి- తక్కువ ఖర్చుకే!

ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ లైటు కండ్లకు హాయి నిచ్చు ననుట నబజే. దాని చల్లని కాంతి కండ్లకు విశ్రాంతి నిచ్చి, శ్రమలేకుండా చేయును. ఇదంతా చాల తక్కువ ఖర్చులోనే! ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ లాంపులు మామూలు (ఫిలమెంటు) లాంపు కన్నా అదే కరెంటుకు మూడింత లెక్కువ కాంతి నిచ్చును. నేడే ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ లైట్లను మీయింట అమర్చుకోండి!



ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ దీపాలు సగటున 7500 గంటలు పని చేయును మీ ఇంట ఫిలిప్సను అమర్చుకోండి.

ఫిలిప్స్

'టి ఎల్' ఫ్లూరెసెంట్ లాంపులు & ఫిట్టింగులు

— మీకు కోరిన వెలుగు నిచ్చును.

మీ ఇంట ఫ్లూరెసెంటు దీపాలను అమర్చుకొని వాడుటెట్లో తెలుపమని మీ స్థానిక ఫిలిప్స్ లాంపుల డీలరును అడగండి లేదా వ్రాసి తెలుసుకోండి. నలహాను మీరు వుచితముగా నిర్మొగమాటముగా పొందండి.

PHILIPS

బ్రాంచిలు: కలకత్తా . మద్రాసు . బొంబాయి . ఢిల్లీ . లక్నో . కాన్పూర్ . పాట్నా . బెంగుళూరు



మీ మోటార్ కారు ఏచేతదైనా సరే...

మీరు ఎంతోమంచిపనిని పొందెదరు

కాల్‌టెక్స్ ఇంజన్ లూబ్రికేషన్‌తో

ఈ ప్రీమియమ్ మోటార్ ఆయిల్ అరుగుదలను ఆరంభించక ముందే నిరోధించును అన్ని విధముల సర్వీసునందునూ మీ ఇంజన్‌యొక్క కదిలే భాగముల మధ్య ముఖ్య లూబ్రికేషన్ పొరను నిలువు కొనుటకు మీరు కాల్‌టెక్స్ ఆర్ పి ఎమ్. పై నాధారపడవచ్చును. ప్రత్యేక అదనపు పదార్థాలు కీయమును తుప్పు తినివేయుటను నిరోధించును; శోధక పదార్థాలు మీ ఇంజన్‌ను జిడ్డు, వార్నిస్, బురద మరియు బొగ్గు మసి బారినుండకాపాడును.

కాల్‌టెక్స్ ఆర్.పి.ఎమ్.

CALTEX RPM

ది ప్రీమియమ్ హెచ్ డి మోటార్ ఆయిల్‌ను ఉపయోగించుడు

కాల్‌టెక్స్ పెట్రోలియమ్ ప్రాడక్ట్స్

M 63

ఉద్యోగుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు, నవంబరు 25.— కుదరాసు, కర్నూలు, గుంటూరులనుంచి ఇక్కడికి వచ్చిన ఉద్యోగుల పిల్లలకు అవసరమయిన సౌకర్యాలన్నీ ఏర్పాటుచేయవలసిందిగా విద్యాసంస్థల ప్రధానాధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఒకవేళ ఏ పాఠశాలలో సౌకర్యత విద్యార్థులను చేర్చుకోడానికి తగినంతమంది లేకపోతే విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయానికి కంటే ఆ సంగతిని తెలియచెయ్యాలని ఆదేశించారు. ఇక్కడికి బదిలీఅయి వచ్చిన ఉద్యోగుల పిల్లల చదువుకు ఎటువంటి అసౌకర్యమూ కలిగింప వద్దని ఆదేశించారు.

వెనుక బడిన జాతులలో మరికొన్ని కులాల చేరిక

హైదరాబాదు, నవం 25: సాంఘిక సంక్షేమశాఖ తయారుచేసి పట్టీలో పెరికెబలిజ, పురగిరి క్షత్రియ కులాల వారినీ, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలలో అక్కడక్కడ నివసిస్తున్న పత్రికులవారినీ వెనకబడిన జాతుల జాబితాగా పరిగణించి చేర్చవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S Radha Krishna, at The Andhra Patrika Press, No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.